తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త


# ఓ ప్రాణం పోతూ... మరో ప్రాణాన్ని కాపాడింది

**-వైజాగ్ నుంచి తిరుపతికి గుండె తరలింపు**

రేణిగుంట, జూన్ 14 ప్రభాతవార్త: ఒక నిండు జీవితం ఆరిపోయింది. మరో జీవితానికి జీవం పోసింది. విశాఖ పట్టణంలో చనిపోయిన ఓ వ్యక్తి గుండె తిరుపతి పద్మావతి సూపర్ స్పెషాలిటీ(హృదయాలయ) ఆస్పత్రిలో హృద్రోగంతో చావు బతుకుల మధ్య కొట్టు మిట్టాడు తున్న మరొకరికి ప్రాణంపోసిన సంఘటన శుక్రవారం సాయంత్రం జరిగింది. వివరాలు ఇలా... విశాఖ పట్టణం కిమ్స్ ఆస్పత్రిలో సంజీవ రావు (39) బ్రెయిన్ డెడ్ అయి మృతి చెందాడు. చనిపోయిన వ్యక్తి గుండె తిరుపతి పద్మావతి (హృదయాలయ) ఆస్పత్రిలో పొందుతున్న కాకినాడ మండలం తిమ్మాపురం చెందిన విజయ కుమార్ (26) అవసరమైంది. ఈ క్రమంలో తక్షణ స్పందించిన అధికారులు


గ్రీన్ ఛానల్ ద్వారా తరలిస్తున్న గుండె

విశాఖపట్నం నుంచి ప్రత్యేక విమానంలో గుండెను జాగ్రత్తగా రేణిగుంటకు రప్పించారు. గ్రీన్ ఛానల్‌ద్వారా పోలీసులు విమానాశ్రయం నుంచి గుండెను తిరుపతి పద్మావతి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి హుటాహుటిన పంపిం చారు. దీంతో ప్రాణాపాయం నుంచి వైద్యులు విజయ కుమార్‌ను కాపాడే ప్రయత్నంలో ఆరు గంటల పాటు శ్రమించి శస్త్రచికిత్స త గుండెను అమర్చే కార్యక్రమాని విజయవంతం చేసినట్లు వైద్య బంద్యం వివరించింది.

---

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో...

# అక్రమ నియామకాలు

**-ఆలయాధికారి, ఓ ఉగ్యోగి నిర్వాహకం! -లక్షలు తీసుకున్నారు**
**-కాగితం ఇచ్చి చేతులు దులుపుకున్నారు - ఆ కాగితంలో ఎక్కడుందో తెలియదంటున్న ఆలయాధికారులు**

*ఆలయాలల్లో కష్టం లేకుండా కాసులు దండుకోవచ్చుననే ఓ నానుడితో, యువత ఇక్కడ తిష్టవేసి, దేవుడి డబ్బులతో జల్సాలకు ఉపక్రమిస్తున్నారు. యువత డబ్బ సంపాదించాలంటే ఏ పరిశ్రమలోనైనా, లేక సొంత వ్యాపారాలు చేసుకొని కుటుంబాన్ని పోషించుకోవచ్చు. అయితే సులభమైన సంపాదనకు అలవాటు పడి, శివుడికే అడ్డ నామాలు పెట్టాలని చూసే యువతకు ఇప్పడు ఆ ముక్కంటే నిలువ నామాలు పెట్టినట్లు తెలుస్తున్నది. ఈ ఆలయం నుండి త్వరలో పదవీ విరమణ పొందే ఆలయాధికారి, ఓ ఉద్యోగి కలిసి ఆడి నాటకంలో యువత బలైపోయారు. ఇప్పటికైనా ఆలయంలో ఉద్యోగాలు ఆశించే యువత మేలుకొని వారిద్దరి వద్ద నుండి చెల్లించిన ముడుపులను రాబట్టుకోక పోతే మరింత నష్టపోయే ప్రమాదం వుంది. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ఉద్యోగ నియామకాలకు సంబంధించి నియమ నిబంధనలు వర్తించవు. ఉద్యోగంలో చేరే వారి అర్హత అవసరం లేదు, కాసులు ఇచ్చే స్థోమత, ఆధార్ కార్డు వుంటే శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉద్యోగం. దేవాదాయశాఖ నుంచి ఓ కాగితం అందుతుంది. అవుట్ సోర్సింగ్ అయితే ఏదో ఒక ఏజెన్సీ ద్వారా నియామకాలు చేపట్టాలి, ఆలా కాకుండా ఆలయాధికారే ఓ ఏజెన్సీగా మారి ఉద్యోగులను నియమించుకున్నాడు. నియమ నిబందనలు తెలిసి కూడా కార్యనిర్వహణాధికారి నుండి కింది స్థాయి సిబ్బంది వరకు జీతాల ఫైల్ మీద చెల్లింపుకు సంతకాలు పెట్టేశారు. నియమ నిబంధనల గురించి 'ఆడిట్ అభ్యంతరం చేప్పే వరకు' బయట పడలేదు. ఆడిట్ విభాగం అధికారులు విలాఖత్ అయితే ఎంచక్కా జీతాలు తీసుకునే వారు. ఇందులో మతలబు ఏమిటో ముక్కంటీశునికే ఎరుక. త్వరలో ఉద్యోగ విరమణ చేసే ఆలయాధికారికి దేవుడు అన్నా, దేవుడి కాసులన్నా లేక లేకుండా పోయింది*



శ్రీకాళహస్తి జూన్ 14 ప్రభాతవార్త శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉద్యోగాలకు సంబంధించి పాలకుల ఉత్తరాలతో దేవాదాయశాఖ కమిషనర్ కార్యాలయం విచ్చల విడిగా వ్యాపారం సాగించింది. ఈ నేపథ్యంలో ఎన్నికలకు ఓ వారం ముందు కోడ్ అమలులోకి వచ్చిన తరువాత పాత తేదీలతో కొందరు ఉద్యోగవకాశాలు పొందారు. ఇందులో అర్చకులు, రాజకీయ పలుకుబడి కల్గిన నాయకుల ఉత్తరాలపై సుమారు 50 మంది అనుమతి సాధించుకున్నట్లు సమాచారం. గత పాలకుల తమ వారిని ఉద్యోగాల్లో నియమించు కోవాలని ఎన్నిల సమయంలో తెచ్చిన ఉద్యోగుల సిఫార్సు ఉత్తర్వ్యులు, ఇప్పుడు కొత్తగా ఎన్నికైన శాసనసభ్యుడు తమ వారిని నియమించాలని పట్టుపడుతున్నట్లు సమాచారం.

**అవుట్ సోర్సింగ్ ముసుగులో...**

నాయకులు, ఆలయంలోని ఓ ఉద్యోగి చట్టంలోని లోసుగులను తమకు అనుకూలంగా మలచుకొని కాసుల వర్షం కురిపించుకొనుటకు ప్రణాళికా బద్దంగా వ్యవహారించారు. అవుట్ సోర్సింగ్ ముసుగులో సాగించిన వ్యాపారంలో భారీ ఎత్తున కాసులు చేతులు మారినట్లు సమాచారం. అయితే చట్టాల్లోని లోసుగుల్ని తెలుసుకోలేని నిరుద్యోగులు దళారులు చేతికిచ్చిన కరెన్సీతో అప్పుల పాలయ్యారు. అయితే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా కాగితం అయితే సాధించుకున్నారు. దీనిపై ఆడిట్ అభ్యంతరం రాసింది. కారణం అవుట్ సోర్సింగ్ అంటే తప్పని సరిగా ఏజెన్సిల ద్వారా నియమించుకోవాల్సి ఉంది. కానీ ఇక్కడి ఉద్యోగులు చట్టాల్లోని వాస్తవాల్ని మభ్యపెట్టి ఉత్తర్వులు పొందిన వారికి సంబంధించిన జీతాల బిల్లులు పొందుపరుస్తున్నారు. కానీ ఆడిట్ శాఖ అభ్యంతరం చెప్పటంతో చిరుద్యోగుల గుండెల్లో రైళ్ళు పరుగెత్తుతున్నాయి. ఇక్కడ అడుగుపెట్టితే చాలు గడిచిపోతుందని భావించిన వారికి నేడు చుక్కలు కనబడుతున్నాయి. శ్రీకాళహస్తీశ్వరాలయంలో గత పాలకులు అవకాశం ఉన్న చోటల్లా ఉపయోగించు కున్నారు. ఈ ముసుగులోనే కొందరు అర్చకులుపై స్థాయిలో అధికారుల జేబులను నింపి తమ పబ్బం గడుపుకున్నారు. పిఆర్ఓ కార్యాలయం వద్ద ఓ 50 మందిని సంపాదించుకోమంటూ అవకాశం కల్పించారు. కొత్త ప్రభుత్వం కొత్త నాయకుడు వచ్చిన తరువాత ఆలయంలో ప్రక్షాళణ చేయాల్సి ఉందని రెగ్యూలర్ ఉద్యోగుల తప్ప మిగిలిన వారికి సంబంధించి వివరాలు ఇవ్వాలని కోరారు. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో కొలువు అంటే తమ జీవితాలు సాగిపోతాయనే భావంతో కొందరు లక్షలు ఓ ఉద్యోగి చేతిలో పోసారు. ఆ ఆలయాధికారి, ఉగ్యోగి దేవాదాయశాఖ నుంచి కాగితం సాధించి ఇచ్చారు. అయితే ఆ కాగితానికి ప్రాణం లేదనే విషయం పాపం ఆ యువకులకు తెలియదు. దేవాదాయశాఖలో అవినీతి జలగల వల్ల సామాన్యులు తిప్పలు పడుతున్నారు.ఏ విధంగా ఉద్యోగులను నియమించుకోవాలో తెలిసిన ఆలయాధికారికి, ఆ ఉద్యోగికి కాసులపై కుక్కర్తినా... లేక రాజకీయ నాయకులు ఒత్తిడో అర్థం కావడంలేదు. మరి ఏం జరుగుతుందో ఏమో వేచి చూడాలి.

---

## వైకాపా పాలనలో...

# విధ్వంసం తప్ప.. అభివృద్ధి లేదు

**- తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం - చంద్రబాబు ఐదు సంతకాలపై దేశం నేతల సంబరాలు**


సమావేశంలో ప్రసంగిస్తున్న తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం

కుప్పం, జూన్ 14 ప్రభాతవార్త : ఐదేళ్ల వైకాపా పాలనలో కుప్పంలో విధ్వంసాలు తప్ప అభివృద్ధి జరగలేదని కుప్పం తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బస్టాండు వద్ద ఎన్టీఆర్ విగ్రహంకు నివాళులు అర్పించిన అనంతరం సిఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీల మేరకు ఐదు అంశాలకు సంబంధించి తొలి సంతకాలు చేయడం పట్ల దేశం శ్రేణులు కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా నిరుద్యోగులు, కాంట్రాక్టు అధ్యాపకులు, నేతలు సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైకాపా పాలనలో ఒక్క ప్రాజెక్టు కూడా తీసుకురాలేకపోయారన్నారు. కుప్పంలో వైకాపా శ్రేణులు అన్న క్యాంటీన్‌ను గతంలో ధ్వంసం చేశారన్నారు. అయినా పేదల కోసం అన్న క్యాంటీన్‌ను నిరంతరం కొనసాగించామన్నారు.కుప్పంలో యుద్ధం చేసి ఓట్లు గెలిచామన్నారు. పార్టీ కార్యకర్తల శ్రమను అభినందిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు సంబంధించి మెగా డిఎస్సీ ద్వారా 16వేల పోస్టుల భర్తీకి సిఎం చంద్రబాబు నాయుడు తొలి సంతకం చేయడం గొప్ప విషయమన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, నాలుగు వేలకు పింఛన్లు పెంపు, అన్న క్యా ంటీన్ల పునరుద్ధర, నైపుణ్య గణన ఫైలుపై సంతకాలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సిఎం చంద్రబాబునాయుడు చొరవతో హంద్రీ-నీవా కాలువల నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చూస్తామన్నారు. అలాగే అసంపూర్తి కమ్యూనిటీ భవనాలను సైతం పూర్తి చేయిస్తామన్నారు. కార్యక్రమాల్లో చంద్రబాబు కార్యదర్శి మనోహర్, రాష్ట్ర నేతలు గోపీనాథ్, శాంతారాం, డా॥ వెంకటేష్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, బాబు, విశ్వనాథనాయుడు, ఆనందరెడ్డి, నేతలు సాంబశివ ం, మణి, ప్రతాప్, మంజు, జాకీర్, సుబ్బు, రవి, మహేంద్ర, మణి, బాలాజీ,దివాకర్, భాస్కర్, కౌన్సిలర్లు సోము, సురేష్, యశ్వంత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

---

# పకడ్బందీగా సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ

**-తిరుపతి జిల్లాలో 11 పరీక్షా కేంద్రాలు -హాజరు కానున్న 5518 మంది అభ్యర్థులు -జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్**


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్ కుమార్

తిరుపతి కార్పొరేషన్, జూన్ 14 ప్రభాతవార్త : ఈ నెల 16న ఆదివారం యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్షలు 2024 పకడ్బందీగా నిర్వహించాలని పరీక్షలకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ విసి హాల్ నందు ఈ నెల 16న జరగనున్న యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 16న ఆదివారం యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్షలు 2024 పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. తిరుపతి జిల్లాలో ఈ పరీక్షలకు 11 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 5518 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఇందుకొరకు 11 మంది లోకల్ ఇన్స్పెక్టింగ్ అధికారి, 11 చీఫ్ సూపరింటె ండెంట్స్ ,5 మంది జిల్లా అధికారులను సహాయ సమన్వయ అధికారులుగా నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లా జాయింట్ కలెక్టర్ అబ్జర్వర్‌గా వ్యవహరిస్తారని, తిరుపతి ఆర్‌డిఓ పరీక్ష పేపర్ల కస్టోడియన్‌గా వ్యవహరించనున్నారని, తిరుపతి ఆర్‌డిఓ కార్యాలయంలో ఈ నెల 15, 16 తేదీలలో కంట్రోల్ రూం నెం 9000665565, 9676928804లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆదివారం ఉదయం 9.30 నుండి 11.30 వరకు, మధ్యాహ్నం 2.30 నఉండి 4.30 వరకు రెండు సెషన్లలో ఈ పరీక్ష నిర్వహణ ఉంటుందని పరీక్షల సమయానికి 30 నిమిషాల ముందు పరీక్ష కేంద్రాల ప్రధాన గేట్లు మూసివేస్తారని ఆ పై ఒక్క నిమిషం ఆలసనయం అయిన అనుమతి ఉండదని తెలిపారు. పరీక్ష రాయనున్న అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన ఐడి కార్డు కూడా తీసుకురావాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో మౌళిక వసతులను కల్పించాలని ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి ఆలసత్వం లేకుండా పక్కాగా ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ శాఖ వారు నిబంధనల మేరకు అభ్యర్థుల ప్రిస్కింగ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, యుపిఎస్సి అధికారి, విధులు కేటాయించబడిన చీఫ్ సూపరింటటెండెంట్లు, ఇన్స్పెక్టింగ్ అధికారులు, సహాయ కోఆర్డినేటింగ్ అధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు.

---

# ఆల్తూర్పాడు రిజర్వాయర్ పనులు పూర్తి చేయిస్తా

**ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ**


ఎమ్మెల్యే రామకృష్ణను సత్కరిస్తున్న అధికారులు

వెంకటగిరి టౌన్, జూన్ 14 ప్రభాతవార్త : అర్థాంతరంగా ఆగివున్న అల్తూరుపాడు రిజర్వాయర్ పనులను పూర్తి చేస్తానని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరిలోని తెలుగు అతిధి గృహంలో ఎమ్మెల్యే నీటి పారుదల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. రైతులకు ఆల్తూరుపాడు రిజర్వాయర్ సాగునీటి కొరకు ఎంతగానో ఉపయోగపడు తుందని తెలిపారు. గత ప్రభుత్వం ఆల్తూరుపాడు రిజర్వాయర్ పనులను ఆపివేసిందని విమర్శించారు. ఎస్ఎస్ కెనాల్ పనులను కూడా పూర్తి చేయిస్తానని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని చెప్పారు. సంవత్సరానికి నాలుగు లక్షల ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పారు. మెగా డిఎస్సి, 4 వేల రూపాయిలు పెన్షన్ పెంపు అన్నా క్యాంటీన్ వాటిపై సిఎం చంద్రబాబు నాయుడు మొదటి సంతకం చేశారని తెలిపారు. రాష్ట్ర పరిపాలన చంద్రబాబు నాయుడు అభివృద్ధి బాటలో సాగిస్తారని చెప్పారు. మున్సిపాలిటీలో జరిగిన అవినీతిని వెలికి తీస్తానని చెప్పారు. మున్సిపల్ సమావేశాలు నిర్వహించి దొంగ బిల్లులు పెట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారని అందువల్ల సమావేశాన్ని వాయిదా వేయించినట్లు చెప్పారు. తెలుగు గంగ, జల వనరుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రాధాకృష్ణమూర్తి, బాబు రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ రాజేశ్వరరావు, రూరల్ మండలం పార్టీ అధ్యక్షుడు చంద్రమౌళి రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వర రావు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## టిటిడి నూతన ఈఓగా శ్యామలరావు-ధర్మారెడ్డిని సాగనంపిన ప్రభుత్వం



తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి: విధి నిర్వహణలో నిక్కచ్చితనం.... సేవా తత్పరత. అంకితభావ సేవలు ఐఏఎస్ అధికారి జె.శ్యామలరావును టిటిడి ఈఓగా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు శుక్రవారం రాత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్‌ప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు. సెలవుపై ఉన్న టిటిడి ఈఓ ఏవి ధర్మారెడ్డిని తప్పించింది. 1997 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన శ్యామలరావు ప్రస్తుతం ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన పనితీరు, టిటిడి ధార్మికసంస్థకు ఆయన సేవలు అవసరమని గుర్తించిన ప్రభుత్వం ఈ నియామకం చేపట్టింది. సిఎం హోదాలో తిరుమలేశుని దర్శించుకుని, సచివాలయంలో బాధ్యతలు చేపట్టిన చంద్రబాబునాయుడు 24గంటల్లో టిటిడి ఈఓ పోస్టును భర్తీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

---

# అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న


రక్తదానం చేస్తున్న దృశ్యం

తిరుపతి హెల్త్, జూన్ 14 ప్రభాతవార్త : స్విమ్స్ బ్లడ్ బ్యాంక్ విభాగం ఆధ్వర్యంలో తిరుపతి సిఐటియు కార్యాల యం, యశోదానగర్ నందు శుక్రవారం స్వచ్ఛంద రక్తదాన శిబిరంను విజయవంతంగా నిర్వ హించినట్లు మెడికల్ సూపరింటె ండెంట్ డా.రామ్ తెలిపారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి అభ్యర్థన మేరకు నిర్వహించిన రక్తదాన శిభిరంను స్విమ్స్ సిఎంఓ డా. మునస్వామి, బ్లడ్ బ్యాంక్ విభాగాధిపతి డా. శ్రీధర్ బాబు ప్రారంభించారు. సిఐటియు, సిపిఎం నాయకులు, పరిసర ప్రాంత ప్రజలు ఈ శిభిరానికి స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసినట్లు తెలిపారు. స్వచ్ఛంద రక్తదాన శిభిరంలో స్విమ్స్ బ్లడ్ బ్యాంక్ విభాగాధిపతి డా.శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జూన్ 14వ తేదిన రక్తదాన దినోత్సవాన్ని జరుపుకుంటారని, అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని పేర్కొన్నారు. మన దేశంలో రక్తంఅందక ప్రతి రోజు దాదాపు 10 వేల మంది చనిపోతున్నారని ఆయన తెలిపారు. క్యాంపు నిర్వాహకులు కందారపు మురళి మాట్లాడుతూ తాము అడిగిన వెంటనే ఈ శిబిరంను నిర్వహించుటకు అంగీకరించిన స్విమ్స్ ఉప కులపతి, సంచాలకులు డా. ఆర్‌వి కుమార్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బ్లడ్ బ్యాంక్ వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పాల్గొని 48 మందికి బ్లడ్ గ్రూపింగ్ పరీక్షలు నిర్వహించగా 36 మంది వ్యక్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. డా.సురేష్ బాబు, డా. జీవన్, సిస్టర్ ఇందిరమ్మ, టెక్నిషియన్లు కె.శ్రీదేవి, ఎస్.అనిత, కె.శోభరాణి, ఎంఎస్‌డబ్ల్యూ బి. శ్రీదేవిలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

చిత్తూరు, జూన్ 14 ప్రభాతవార్త : చిత్తూరు తాలూకా పరిధిలోని బెంగుళూరు- తిరుపతి జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందారు. స్నేహితుని జన్మదినాన్ని పురస్కరిందుకొని ఒకే బైక్‌పై ముగ్గురు యువకులు కేకును తీసుకెళ్తూ ఎదురుగా వుస్తున్న ఈచర్ వాహనాన్ని ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతి చెందిన వారిలో బంగారుపాలెం మండలం సంక్రాంతి పల్లెకు చెందిన పవన్, మంజు, శరణ్‌లుగా పోలీసులు గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే తాలూకా పోలీసులు సంఘటనా స్థలం చేరుకుని మృతి చెందిన ముగ్గురు యువకుల మృతదేహాలను పోస్టుమార్ట నిమిత్తం చిత్తూరు ఆసుపత్రి తరలించి కేసు నామోదు చేసిన ధర్యాప్తు చేస్తున్నారు.

---

# అడిగేవారేరీ !

**-కొత్తవ్యక్తుల కదలికలపై అస్సలు కనిపించని నిఘా -విశ్వవిద్యాలయాల్లోకి ఎవరు వస్తున్నారో... ఎవరు వెళుతున్నారో -భద్రత సిబ్బంది విధులు నామమాత్రమే**

ప్రభాతవార్త-తిరుపతి:
ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధిచెందిన తిరుపతిలో ప్రధానంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో శ్రీవేంకటేశ్వర, పద్మావతి మహిళ విశ్వవిద్యాలయాల ప్రవేశద్వారాల వద్ద పూర్తిస్థాయి నిఘా కొరవడింది. విశ్వవిద్యాలయాల్లోనికి ఎవరు వస్తున్నారు, ఎవరు వెళుతున్నారనే కనీస సమాచారం కూడా లేకపోతోందంటే భద్రత సిబ్బంది విధులు ఏ పాటిదో తెలుస్తుంది. కొత్తవ్యక్తులు ఎవరైనా యధేచ్ఛగా లోపలకు వెళ్ళి బయటకు రావడం జరుగుతోంది.ఆటోలు, కార్లు, ఇతరత్రా వాహనాల్లో అటు ఎస్వీయూలోనికిగానీ, ఇటు పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం లోనికి వెళుతున్నా ప్రవేశగేట్ల వద్ద ప్రశ్నించే వారే లేకపోతున్నారు. యూనివర్సి టీల ప్రవేశ నిష్క్రమణ మార్గాల గేట్ల వద్ద కనీసం సిసికెమెరాలు గానీ ఏర్పాటు చేయలేక పోవడం ఆశ్చర్యకరంగా మారింది. ఏదేని జరగరాని సంఘటనలు జరిగినపుడు నానా హంగామా చేసే విశ్వవిద్యాలయాల అధ్యాపకులు, విద్యార్థిసంఘాలు విద్యార్థుల,విద్యార్థినుల భద్రతపై అవసరమైన చర్యలు తీసుకోవడంలో




విఫలమయ్యారనేది స్పష్టమవుతోంది. ఇందుకు నెలరోజుల క్రిందట పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ప్రధాన ప్రవేశద్వారం వద్ద రాజకీయపార్టీల నాయకులు దాడులు చేసుకోవడం, తీవ్రస్థాయిలో రగడ జరిగింది. ఈ ఘటనలో అరకొరగా ఉన్న సిసి కెమెరాల్లో రికార్డయిన పుటేజీలు మాత్రమే పోలీసులకు ఆధారంగా మారింది. అక్కడ భద్రత సిబ్బంది విధుల్లో అంతంతమాత్రంగానే నిలబడిపోయారనేది పోలీసులు గుర్తించిన వైఫల్యం.

**-విద్యా సంవత్సరం ఆరంభంలోనే చర్యలు తీసుకుంటారా!**

రాయలసీమజిల్లాల్లోనేగాక తెలుగురాష్ట్రాల్లోని అనేక జిల్లాల నుండి నాణ్యమైన ఉన్నతవిద్యకోసం విద్యార్థులు, విద్యార్థినులు తిరుపతిలో చదవడం పై ప్రత్యేక దృష్టిసారిస్తుంటారు. తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయాలు ప్రధానం. ఈ రెండు విశ్వవిద్యాలయాల్లో పలు రకాల ఉన్నత కోర్సుల్లో ప్రవేశాలు పొందుతున్న వారు దాదాపు ఐదారువేల మందికిపైగానే విద్యార్థులు ఉంటారు. ఈ విశ్వవిద్యాలయాల ప్రాంగణాల్లోనే బయటి ప్రాంతాలకు చెందిన విద్యార్థులు విద్యార్థినులకు హాస్టల్స్ భవనాలు కూడా ఉన్నాయి. ఇక్కడ విద్యార్థులకు తగిన భద్రత కల్పించాల్సి న అవసరం విశ్వవిద్యాలయాల విసిలు, రిజిస్ట్రార్‌లపై ఉంది. అయితే వచ్చామా...వెళ్ళామా అనే ధోరణితో అధ్యాపకులు, వర్సిటీల విసిలు, రిజిస్ట్రార్‌లు, రెక్టార్‌ల పనితీరు తయారైంది. విద్యార్థిసంఘాల నాయకులుకూడా విద్యార్థుల,విద్యార్థినుల భద్రతపై కనీసం పట్టించుకునే పాపానలేదు,

**-ప్రవేశగేట్ల వద్ద ఇన్,అవుట్ రిజిష్టర్‌లేదీ**

ఎంతో పేరుగాంచిన తిరుపతిలోని ఎస్వీయూనివర్సిటీకి ఐదుగేట్లద్వారా విద్యార్థులు, విద్యార్థినులు,



బయటి వ్యక్తులు ప్రతిరోజూ రాకపోకలు సాగిస్తుంటారు. ఇక్కడ పరిపాలన భవనంలోనికి వెళ్ళే ప్రధాన ప్రవేశమార్గం వద్ద కనీసం సెక్యూరిటీ కూడా లేరు. అస్సలు ఎవరులోపలకు వస్తున్నారు, బయటకు వెళుతున్నారనేది అడిగేవారే లేరు. పద్మావతి మహిళ విద్యాలయంలో ప్రధానంగా పరిపాలన భవనం వెళ్ళే ప్రధాన గేట్‌తోబాటు హాస్టల్స్ కెళ్ళే మరో గేట్ ఉంది. ఈ రెండు గేట్లలో ఔట్‌సోర్సింగ్ సెక్యూరిటీ సిబ్బంది తూతూ మంత్రంగా మొక్కుబడి విధులునిర్వహిస్తుంటారు. ముఖ్యంగా మహిళలు, విద్యార్థినులు చదువుకునే ఈ విశ్వవిద్యాలయం ప్రాంగణంలోనికి ఎవరు వెళ్ళాలన్నా, విద్యార్థినుల తల్లిదండ్రులు కలవాలన్నా రిజిష్టర్‌లు నిర్వహించాలి. అయితే ఇక్కడ కనీసం భద్రత చర్యలు తీసుకోవడం లేదు. ప్రధాన పరిపాలన గేట్‌లో, హాస్టల్స్ కెళ్ళే గేట్లలో ఎవరు వస్తున్నారు. ఎవరు వెళుతున్నారనే కనీసం నమోదు చేయాల్సి న అవసరం సెక్యూరిటీ సిబ్బంది పాటించడంలేదు. విద్యా సంవత్సరం ఆరంభమవుతున్న సమయంలో వర్సిటీల విసిలు, రిజిస్ట్రార్‌లు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాల్సి ందే.

## కుప్పం రెస్కోలో ఉద్యోగ నియామకాలపై విచారణ

**కుప్పం, జూన్ 14 ప్రభాతవార్త :** కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (రెస్కో) పరిధిలో గతంలో చేపట్టిన ఉద్యోగ నియామకాలపై ఫిర్యాదులు అందిన నేపథ్యంలో శుక్రవారం అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆనందం విచారణ చేపట్టారు. కుప్పం రెస్కో పరిధిలో గతంలో 19మంది ఉద్యోగులను నియమించడం పట్ల శాంతిపురం మండలం తుమ్మిశికి చెందిన నగేష్ అనే వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగాలు కల్పించారని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉన్నతాధికారుల ఆదేశాలతో అసిస్టెంట్ రిజిస్ట్రార ఆనందం కుప్పం రెస్కో కార్యాలయంకు చేరుకుని ఉద్యోగాల నియామకాలపై విచారణ చేపట్టారు. విచారణ అంశాలను అసిస్టెంట్ రిజిస్ట్రార్ పూర్తిస్థాయిలో ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో అందించనున్నట్లు సమాచారం.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం



**కుప్పం, జూన్ 14 ప్రభాతవార్త :** స్థానిక శ్రీ తిరుపతి గంగమాంబ అమ్మవారి ఆలయం వద్ద రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ వైద్యం శాంతారా ం, రాష్ట్ర కమిటీ సభ్యుడు లక్ష్మీ దివాకర్‌లు సిఎం చంద్రబాబునాయుడు చిత్రప టానికి పాలాభిషేకం నిర్వహించారు. ఇన్‌చార్జ్ పిఎస్ ముని రత్నం నేతృత్వంలో అమ్మవారికి టెంకాయలు పగలగొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా రాష్ట్ర కన్వీనర్ శాంతారాం మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్ర ప్రజలు సుబిక్షంగా ఉండాలని అలాగే ముఖ్యమంత్రికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అమ్మవారిని కోరుకున్నారు. సుబ్రమణ్యం, రమేష్, కృష్ణప్ప, రవి, లోకేష్, ఎల్లప్ప, గంగరా జు, జ్యోతీష్, మురుగేష్, నాగేంద్రబాబు, సునీల్, అశోక్, చంద్రశేఖర్, రామకృష్ణ, రాము, విజయ్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు దేశం నేతలచే ఆర్థికసాయం



**కుప్పంరూరల్, జూన్ 14 ప్రభాతవార్త :** కుప్పం మున్సిపల్ పరిధి ఎన్టీఆర్ కాలనీకి చెందిన అఫ్జల్ అనారోగ్యంతో మృతి చెందాడు. అలాగే 18వవార్డుకు చెందిన భవ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ నేపథ్యంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ తరపున బాధిత కుటుంబాలకు చెరో పదివేల రూపాయల వంతున దేశం నేతలు ఆర్థికసాయం అందించారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాకీర్, సీనియర్ నేతలు ఆర్‌ఆర్ రవి, ఫైరోజ్, ఉమర్, జాలు, తబ్రేజ్, లోకేష్, ఖలీల్ పాల్గొన్నారు.

## రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

**కుప్పంరూరల్, జూన్ 14 ప్రభాతవార్త :** సాయిమాతా సేవా ట్రస్ట్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, బెంగళూరు శంకర కంటి ఆస్పత్రిచే ఈనెల 16న కుప్పం బాలుర హైస్కూల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుందని ట్రస్ట్ వ్యవస్థాపకులు డిఎన్ జగదీష్‌బాబు తెలిపారు. కంటి జబ్బులతో బాధపడేవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 9391833999 నెంబరును సంప్రదించా లని కోరారు.

## సిఎం చంద్రబాబుకు బార్ అసోసియేషన్ కృతజ్ఞతలు

**కుప్పంరూరల్, జూన్ 14 ప్రభాతవార్త :** వైకాపా ప్రభుత్వం గతంలో అమల్లో తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్-2022 చట్టాన్ని రద్దు చేస్తూ సిఎం చంద్రబాబు నాయుడు సంతకం పెట్టడం పట్ల కుప్పం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కెసి చంద్రప్ప, కార్యదర్శి కొత్తపల్లి ఉదయ్‌కుమార్‌లు సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల సూచనలను గత ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదన్నారు. ఈ నేపథ్యంలో తమ ఉద్యమానికి మద్దతు పలికి అధికారంలో రాగానే నిరంకుశచట్టాన్ని రద్దు చేస్తూ సిఎం చంద్రబాబునాయుడు సాహసోపేతమైన నిర్ణయం తీసుకోవడం పట్ల సిఎంకు ధన్యవాదాలు తెలిపారు.

## ల్యాండ్ టైటిలింగ్ ఆక్ట్ రద్దు పట్ల న్యాయవాదుల హర్షం

**పలమనేరు, జూన్ 14ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాన స్వీకారం చేసిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ ఆక్ట్ రద్దుపై 2వ సంతకం చేపట్టడం పట్ల పలమనేరు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక కోర్టు వద్ద జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మొట్ట మొదటగా ల్యాండ్ టైటిలింగ్ ఆక్ట్‌ను రద్దు చేయాలని పలమనేరు బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఉద్యమం మొదలు పెట్టడం జరిగిందని అది చిలికి చిలికి గాలువానలా విస్తరించి రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు రైతు సంఘాలు, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన నిరాహరణ దీక్షలు, దర్నాలు చేపట్టారని పేర్కొనారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీపతి, న్యాయవాదులు ఎల్. భాస్కర్, షేక్ షరీఫ్, లక్ష్మన్, జగదీష్, క్రిష్ణప్ప, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోబోటిక్ కీళ్ళ మార్పిడిపై ప్రజలకు అవగాహన పెంపొందించుకోవాలి

**పలమనేరు, జూన్ 14, ప్రభాతవార్త:** రోబోటిక్ పద్దతితో కీళ్ళ మార్పిడి సులభదాయకం అని బెంగళూరు మణిపాల్ ఆసుపత్రి వైద్యులు డా. దినేష్ మన్ని తెలిపారు. పట్టణంలో శుక్రవారం జరిగిన ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోబోటిక్ చికిత్స ద్వారా కీళ్ళ మార్పిడితో రోగులు దీర్ఘకాలిక కీళ్ళ నొప్పులకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో నూతనంగా రోబోటిక్ పరికరాలతో కీళ్ళ మార్పిడి చికిత్స చేపడుతున్నామని తెలిపారు. రోబోటిక్ చికిత్స పలమనేరులోని ఓ మహిళకు మెదటి సారి చేపట్టడం జరిగిందని ఆమెకు చికిత్స చేసిన 24 గంటలలో నడవగలుగుతున్నారని తెలిపారు. రోబోటిక్ చికిత్స ద్వారా తక్కువ రక్తశ్రవం, తక్కువ నొప్పితో చికిత్స పూర్తి చేయగలమని తెలిపారు. పట్టణంలో సాయిహెల్త్‌కేర్ ఆసుపత్రిలో నెలలో రెండు రోజులు మాణిపాల్ వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహింస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. మన్ని, డా. రాజారెడ్డి పాల్గొన్నారు.

## వైష్ణవీదేవీ ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ

**పుదిపట్ల(చౌడేపల్లి), జూన్ 14 ప్రభాతవార్త :** మండలంలోని పంచాయతీ కేంద్రం స్వయంభు వైష్ణవీదేవీ ఆలయంలో సాంప్రదాయ బద్ధంగా పూజలు జరిగాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. ఉదయాన్నే మహిళా అర్చకురాలు శ్రావణిచే అమ్మవారికి విశేషాభిషేకం అలంకరణ గావించారు. ఆలయం ప్రాంగణంలోని నాగభైరవుడు, ఆంజనేయస్వామి వార్లను భక్తులు దర్శించుకొన్నారు. భక్తులకు ఆలయ నిర్మాణకర్త వినోద్‌కుమార్‌రెడ్డి పవిత్ర తీర్థ ప్రసాదాలం దించారు.

## గడ్డివామి దగ్ధం...రూ. 20వేలు ఆస్థినష్టం



**చౌడేపల్లి, జూన్ 14 ప్రభాతవార్త :** గడ్డివామి దగ్ధమై రూ. 20వేల వరకు ఆస్థినష్టం సంభవించిన సంఘటన శుక్రవారం చౌడేపల్లిలో చోటు చేసుకొంది. పుంగనూరు అగ్నిమాపక కేంద్రం అధికారి సుబ్బరాజు కథనం మేరకు... మండలంలోని ఆమినిగుంటకు సమీపంలో చౌడేపల్లి రామ్మూర్తికి చెందిన గడ్డివామి వుంది. అకస్మాత్తుగా గడ్డివామికి నిప్పంటుకొంది. గుర్తించిన చుట్టుపక్కలవారు మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసి విఫలమయ్యారు. పుంగనూరు నుంచి అగ్నిమాపక సిబ్బంది తరలివచ్చారు. ప్రమాదస్థలానికి వాహనం వెళ్ళేందుకు దారి లేక పోవడంతో వారు రైతుల సహకారంతో మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడం వల్లనే గడ్డివామి దగ్ధమైనట్లు సుబ్బరాజు తెలిపారు.

## వరసిద్దుని సేవలో సినీ హీరో సాయిధరమ్ తేజ్



**కాణిపాకం, జూన్ 14 ప్రభాతవార్త:** ప్రముఖ సినీ హీరో సాయిధరమ్ తేజ్ శుక్రవారం కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రమేష్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆయనకు వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. ఆయన వెంట అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కాణిపాకం ఆలయ ఈఓ



**కాణిపాకం, జూన్ 14 ప్రభాతవార్త:** పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీ మోహన్‌ను శుక్రవారం కాణిపాకం ఆలయ ఈఓ వెంకటేశు మర్యాదపూర్వకంగా కలిశారు. చిత్తూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అలాగే వేదపండితులచే ఆశీర్వచనం అందించారు. ఈకార్యక్రమంలో ఈఈ వెంకట నారాయణ, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, అర్చకులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి న్యాయవాదుల కృతజ్ఞతలు



**చిత్తూరురూరల్, జూన్ 14 ప్రభాతవార్త :** ఏపి భూ హక్కు చట్టాన్ని (టైట్లింగ్ యాక్ట్) రద్దు చేస్తూ సిఎం చంద్రబాబునాయుడు బాధ్యతలు స్వీకరించిన తొలిరోజే సంతకం చేయడంపై చిత్తూరు జిల్లా న్యాయవాదుల సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయవాదుల సంఘ ప్రధాన కార్యదర్శి పి అశోక్‌ఆనంద్‌యాదవ్ మాట్లాడుతూ ప్రజల స్థిరాస్తులకు ఈ చట్టంతో ముప్పువుందని ముందే పసిగట్టిన న్యాయవాదులు రాష్ట్రవ్యాప్తంగా మూడు నెలలు కోర్టు విధులను బహిష్కరించడంతో పాటు పలు నిరసన కార్యక్రమాలు చేపట్టిన సంగతి విదితమే. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పి అశోక్‌ఆనంద్‌యాదవ్‌తో పాటు ఉపాధ్యక్షులు విశ్వనాద్, షపిల్లా, లోనాధన్, శ్రీనివాసులు, భూప్రసన్న, గోమతి, స్వరూపలక్ష్మీ, సీనియర్ న్యాయవాదులు పి. చంద్రశేఖర్, పిపి రావు, సునీల్, సూర్యప్రకాష్, జ్యోతిరామ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రమేష్‌ను కలిసిన చిత్తూరు శాసనసభ్యులు

**చిత్తూరురూరల్, జూన్ 14 ప్రభాతవార్త:** చిత్తూరుకు విచ్చేసిన అనకాపల్లి ఎంపి సిఎం రమేష్‌ను చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మర్యాదపూర్వకంగా కలసి దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా చిత్తూరు నియోజక అభివృద్ది తదితర అంశాలపై చర్చించారు. ఎంపిని కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, ప్రముఖ పారిశ్రామికవేత్త గురజాల జీవన్ తదితరులు వున్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## సంక్షేమ పథకాలు అమలుపై కూటమి నాయకుల సంబరాలు

**గంగాధర నెల్లూరు జూన్ 14 ప్రభాతవార్త:**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల వాగ్దానాల్లో భాగంగా ఇచ్చిన హామీలలో ముఖ్యమైన ఐదు సంక్షేమ పథకాలపై గురువారం సంతకం చేయడంతో టిడిపి బిజెపి జనసేన కూటమి నాయకులు శుక్రవారం సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన గంగాధర నెల్లూరు బస్టాండు కూడలిలో టిడిపి మండల అధ్యక్షుడు స్వామిదాస్ ఆధ్వర్యంలో బాణాసంచాపేల్చి కేకులను పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో దేవసుందరం, వెంకటేష్, దాము, జ్యోతిరెడ్డి, శ్రీధర్ యాదవ్, ప్రకాష్ నాయుడు, కోదండ రెడ్డి, రుషేంద్ర రెడ్డి, విజయ్ రెడ్డి, గుండయ్య, చిరంజీవి, ప్రకాష్ గోపి, బాబ్జిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## చల్లాబాబును కలసిన మున్సిపల్ కమీషనర్



**పుంగనూరు, జూన్ 14 ప్రభాతవార్త :** నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ చల్లా రామచంద్రారెడ్డిని మున్సిపల్ కమీషనర్ నర్సింహప్రసాద్ శుక్రవారం ఆయన స్వగృహంలో కలిశారు. ఈసందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు పాలనలో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడానికి సహకరించాలని చల్లాబాబును కోరినట్లు తెలిసింది. ఈసందర్భంగా పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిపనులను గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సివిరెడ్డి, పోలీస్ గిరి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పార్థసారధిని కలసిన యాదవ నాయకులు



**పుంగనూరు, జూన్ 14 ప్రభాతవార్త :** రాష్ట్ర హౌసింగ్, మరియు సమాచార, ప్రసారశాఖల మంత్రి కొలుసు పార్థసారధిని యాదవసంఘనాయకులు కలసి ఘనంగా సత్కరించారు. గుర్రంరెడ్డెప్పయాదవ్ సారథ్యంలో విజయవాడలోని ఆయన స్వగృహంలో కలసిన ఉమ్మడి చిత్తూరుజిల్లా యాదవసంఘ నాయకులు మంత్రికి జీడిపప్పుహారం, జీడిపప్పు కిరీటాన్ని ధరింపచేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బాలాజీయాదవ్, టిఎస్ బాబూయాదవ్, పులి బుజ్జీ యాదవ్, పిఎస్ బాబూయాదవ్, సుబ్బారావ్, గోపాల్‌రావ్‌లు పాల్గొన్నారు. కాగా యాదవ సంఘ నాయకులు వియవాడలో చీరాల శాసనభ్యుడు ఎంఎం కొండయ్య, ఎమ్మెల్సీ బీదరవీంద్రలను కలసి అభినందనలు తెలియచేశారు.

## సిఎం చిత్రపటానికి లాయర్ల పాలాభిషేకం

**పుంగనూరు, జూన్ 14 ప్రభాతవార్త:** ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దును స్వాగతిస్తూ పట్టణానికి చెందిన లాయర్లు సిఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా లాయార్లు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయంపై హర్షాతిరేఖాలు వ్యక్తం చేశారు. ప్రజావ్యతిరేఖమైన ఈచట్టానికి గత ప్రభుత్వం సిద్దపడడం వల్ల నామరూపాలు లేకుండా తుడిచిపెట్టుకుపోయిందన్న విషయాన్ని గుర్తుచేశారు.

## ఆరడిగుంటలో వ్యక్తి అనుమానాస్పద మృతి!

**పుంగనూరు, జూన్ 14 ప్రభాతవార్త:** మండలంలోని ఆరడిగుంట గ్రామానికి చెందిన లింగయ్య అనే వ్యక్తి శుక్రవారం అనుమానాస్పద మృతికి గురయ్యాడు. వివరాలిలా ఉన్నాయి. తెలుగుదేశం పార్టీకు చెందిన లింగయ్య గురువారం రాత్రి కనుపించకుండా పోయాడు. కాగా ఆయన శుక్రవారం ఉదయంకల్లా గ్రామం నడిబొడ్డులో శవమై తేలడంతో గ్రామస్తులు హడలిపోయారు. లింగయ్యది సహజరమణం కాదని, ఆయనను ప్రత్యర్థులు హత్యచేసి ఉంటారని కుటుంబీకులు ఆరోపించారు.

## రాహుకాలాభిషేకానికి విశేష స్పందన



**బోయకొండ(చౌడేపల్లి), జూన్ 14 ప్రభాతవార్త :** శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో నిర్వహించిన రాహుకాలాభిషేకానికి విశేష స్పందన లభించింది. ఉదయాన్నే అమ్మవారికి విశేషాభిషేకం, అలంకరణగావించారు. రాహుకాల సమయంలో దంపతుల సమక్షంలో జరిగిన అభిషేకం భక్తులను అలరించింది. అనంతరం పాత కళ్యాణకట్ట భవనంలో అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఇఓ చంద్రమౌళి, అధికారులు, అర్చక, సిబ్బంది భక్తులకు వసతులు సమకూర్చారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## రాచపాలెం వద్ద రోడ్డు ప్రమాదం

**నాయుడుపేట (ఓజిలి), జూన్ 14 ప్రభాతవార్త :**

ఓజిలి మండలం రాచపాలెం వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ముందు వెళుతున్న లారీ ఒక్కసారిగా సడన్ బ్రేక్ వేయడంతో వెనుక వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. నెల్లూరు వైపు నుంచి సుమారు 50 మంది ప్రయాణికులతో చిత్తూరు వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు మార్గం మధ్యలో రాచపాలెం వద్దకు వచ్చేసరికి ముందు వెళుతున్న లారీ సడన్ బ్రేక్ వేయడంతో ఢీకొంది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. అయితే బస్సు ముందు భాగం దెబ్బదింది. ప్రయాణికులను వేరే బస్సులో తరలించే ఏర్పాట్లు చేశారు.

## వేట ప్రారంభించిన గంగపుత్రులు

**కోట, జూన్ 14 ప్రభాతవార్త :**

ప్రాణాలే పెట్టుబడిగా కడలి కెరటాలే కడుపు నింపే కాలచక్రాలుగా, మర పడవలే నేస్తాలుగా నిత్యం పోరాటం చేసే మత్స్యకారుల బతుకు నావనే నడపడానికి సమయం వచ్చింది. శుక్రవారం కోట మండలంలోని మత్స్యకారులు సముద్రంలో వేటకు బయలుదేరారు. చేపల వేటను నమ్ముకొని కుటుంబాలను పోషించే ప్రతి మత్స్యకార కుటుంబానికి వేట నిషేధ సమయం ఆందోళనకు గురిచేస్తుంది. గత రెండు నెలల పాటు వేటకు వెళ్లక కుటుంబం గడవక వీరుపడిన ఇబ్బందులు అన్నీ ఇన్నీ కాదు. కోట మండలంలో సువిశాలమైన తీరప్రాంతం ఉంది. తీరం అందరికీ ఆనందాన్ని హాయిని అందిస్తే మత్స్యకారు గ్రామాల ప్రజలకు ఇది జీవనాన్ని అందిస్తుంది. గంగమ్మ తల్లిని నమ్ముకొని మత్స్యకారులు జీవిస్తున్నారు. తమకు ఇవ్వాల్సిన పరిహారం ఇవ్వాలని మత్స్యకారులు కోరుతున్నారు.

## ఐదు సంతకాలు.. అందరి ఇంటా సంబరాలు

**కోట, జూన్ 14 ప్రభాతవార్త :**



ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి సర్కార్ కొలువు తీరిన రోజు నుంచే అమలుకు శ్రీకారంచుట్టిందని తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి చెప్పారు. శుక్రవారం ఆయన కోటలో విలేఖరులతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రోజే ఐదు సంతకాలు చేసి మాట నిలబెట్టుకున్నారని చెప్పారు. మెగా డిఎస్సీ దస్త్రంపై సంతకం పెట్టి నిరుద్యోగ యువత కళ్లకు రెక్కలు తొడిగారన్నారు. అంతటితో ఆగిపోకుండా మరో నాలుగు హామీలకు సంబంధించిన దస్త్రాలపై సంతకాలు పెట్టి పేదలు, రైతులు, యువత ఇంట ఆనందాన్ని నింపారని చెప్పారు. చంద్రన్న సంతకాలతో ఉమ్మడి జిల్లాలో లక్షలాది కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందన్నారు. కూటమి నేతలు ఈ అడ్డగోలు చట్టాన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చి అమలు చేశారని చెప్పారు.

## ఒకరు రక్షదానం చేస్తే.. వేరొకరికి ప్రాణదానం చేయగలం

**గూడూరు, జూన్ 14 ప్రభాతవార్త :**



తిరుపతి జిల్లా గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు శుక్రవారం రోజు సిఐటియు ఆధ్వర్యంలో కామ్రేడ్ పర్సా సత్యనారాయణ శతజయంతిని పురస్కరించుకొని మెగా రక్తదాన కార్యక్రమం సిఐటియు ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు బివి రమణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ రక్తం అనేది మార్కెట్లో దొరకే వస్తువు కాదని ఎవరో ఒకరు రక్తదానం చేస్తే మనం మరొకరికి ప్రాణదానం చేయగలమని అన్ని దినాలలో కల్లా రక్తదానం చాలా గొప్పదని ప్రమాదాలలో అనుకోకుండా చిక్కుకొనిన వారికి చాలా ఉపయోగకరమని సమాజ సేవని దృష్టిలో ఉంచుకొని సిఐటియు ఇతర సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రక్తదాతలు నారాయణ జూనియర్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ జోగి హరీష్ కుమార్, ఆటో యూనియన్ కార్మికులు పట్టణ కమిటీ తరపున కె. శశి కుమార్, వై. కిషోర్, జె. కళ్యాణ్, కె. పాండు, సిహెచ్ శ్రీకాంత్‌లు రక్తం డొనేటెడ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ సిఐటియు ప్రధాన కార్యదర్శి వైస్. సురేష్, కార్యదర్శి పి. శ్రీనివాసులు, ఆటో యూనియన్ పట్టణ సహాయ కార్యదర్శి బి. రమేష్, అడపాల ప్రసాద్, జి. మధు, బి. చంద్రయ్య, గుర్రం రమణయ్య, ఆసుపత్రి సిబ్బంది డాక్టర్ మధుసూదన్, వై. మనోజ్, స్టాఫ్ నర్స్, మార్తా కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చిన సిఎం చంద్రబాబు నాయుడు

**గూడూరు, జూన్ 14, ప్రభాతవార్త :**



ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు టిడిపి జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెగా డిఎస్సి, పెన్షన్ పెంపు, అన్నా క్యాంటీన్లు ల్యాండ్ టైటిల్ రద్దు అమలు చేస్తూ సంతకం చేశారని గూడూరు పట్టణానికి చెందిన టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీలం కిరణ్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు వృద్దులు, దివ్యాంగులకు పెన్షన్ల పెంపును తెలియజేస్తూ కార్యక్రమం నిర్వహించారు. వృద్ధులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర రాజు, శివకుమార్, ఇజ్రాయిల్, లీలావతి, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

## నేదురుమల్లి ఇంట సందడి

**వాకాడు, జూన్ 14 ప్రభాతవార్త :**

తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి శుక్రవారం వాకాడులోని నేదురుమల్లి నివాసంలో రాజకీయ సందడి నెలకొంది. రాంకుమార్‌రెడ్డి రావడంతో ముఖ్య అనుచరుడు దామోదర ంరెడ్డితో పాటు వాకాడు సర్పంచులు సంఘం అధ్యక్షులు విజయ్ భాస్కర్ రెడ్డి, హిమకుమార్‌రెడ్డి, పాపారెడ్డి రాజశేఖర్‌రెడ్డి, గూడూరు సుధాకర్‌రెడ్డి, చిట్టమూరు మండలాల నాయకులు నేదురుమల్లిని కలిసారు. రామ్ కుమార్‌రెడ్డి వారితో పలు రాజకీయ చర్చలతో పాటు, పార్టీ కార్యచరణ జరగబోవు కార్యక్రమాలు పై చర్చించుకున్నారు.

## శివాజీ విగ్రహం ఏర్పాటుకు అనుమతివ్వాలి

**వెంకటగిరి టౌన్, జూన్ 14 ప్రభాతవార్త :**



చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు పట్టణంలోని కాశిపేట కూడలి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకు బిజెపి నియోజకవర్గ మాజీ కన్వీనర్ టిటి మణి నాయకులు కోరారు. కాశిపేట కూడలిలో నాలుగు అడుగుల స్థలం కేటాయిస్తే సరిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గోపాల్ నాయుడు, బద్రి, మల్లికార్జున, కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ సమావేశం అర్ధాంతరంగా వాయిదా

**వెంకటగిరి టౌన్, జూన్ 14 ప్రభాతవార్త :**



మున్సిపల్ కౌన్సిల్ సమావేశంకు నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణను ఆహ్వానించలేదని సమావేశాన్ని చైర్ పర్సన్ నక్క భానుప్రియ కౌన్సిలర్ చూసిన మేరకు వాయిదా వేశారు. వెంకటగిరి మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల తర్వాత మున్సిపల్ సమావేశాన్ని నిర్వహించేందుకు చైర్ పర్సన్ అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే రామకృష్ణను మున్సిపల్ సమావేశానికి ఎందుకు ఆహ్వానించలేదని టిడిపికి చెందిన కౌన్సిలర్లు చంద్రశేఖర్ రెడ్డి నారిశేఖర్‌లు చైర్ పర్సన్ ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఇంకా ప్రమాణ స్వీకారం చేయనందున సమావేశానికి పిలవలేదని కమిషనర్ సమాధానం తెలిపారు. అయితే అజెండా కాపీని మాత్రం పంపించినట్లు చెప్పారు. అయితే సమావేశాన్ని రెండు మూడు రోజులు వాయిదా వేసి తర్వాత నిర్వహిస్తామని కౌన్సిలర్లు చెప్పడంతో చైర్ పర్సన్ భానుప్రియ సమావేశాన్ని వాయిదా వేసి వెళ్లిపోయారు. వైస్ చైర్మన్ బాలయ్య, కౌన్సిలర్లు ధనియాల రాధా, కళ్యాణి, విజయలక్ష్మి, మల్లీశ్వరి, సుబ్బారావు, శ్రీనివాసులు, వాహిద తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలి

**వెంకటగిరి టౌన్, జూన్ 14 ప్రభాతవార్త :**

రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేసుకొని పంటలు సాగు చేసుకోవాలని ఏడిఏ ఎం. నాగార్జున సాగర్ తెలిపారు. భరోసా కేంద్రాల్లో ఆయన సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట పొలాల్లో మట్టి నమూనాలు సేకరించి పరీక్షలు చేయించాలని సూచించారు. భూసారాన్ని బట్టి పంటలు సాగు చేసుకోవాలని చెప్పారు. పంట సాగు పై రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

## బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే చర్యలు

**సదుం, జూన్14 ప్రభాతవార్త :**



మండల పరిదిలో ఎక్కడైనా సరే బాలకార్మికులను పనిలోపెట్టుకుంటే చర్యలు తప్పవని సమగ్రశిక్ష అధికారి అజయ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఈనెల 1నుంచి 30 వరకు నిర్వహిస్తున్న బాలకార్మిక నిర్మూలన వారోత్సవాల సందర్భంగా ఈయన ఆద్వర్యంలో శుక్రవారం సదుంలోని టీదుకాణాలను, హోటళ్లను, వర్క్‌షాపులను, పలు దుకాణాలను తనికీ చేశారు. కార్యక్రమంలో పీలేరు లేబర్ ఆఫీసర్ ఆనందబాబు, ఎంఈఓశ్రీరాములు, సీఆర్‌పీ విశ్వనాద్ఐసీడీ ఎస్ సూపర్‌వైజర్ మల్లీశ్వరి, గట్టప్ప, మహిళా శిశుసంక్షేమ అధికారి ఉమాదేవి, మహిళా పోలీసు ఆసియా తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ కొలువులపై చిగురించిన ఆశలు

**కోట, మే 14 ప్రభాతవార్త :**

ఉపాధ్యాయ కొలువలపై ఆశలు పెట్టుకున్న నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తీపి కబురు చెప్పింది. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాయంలో బాధ్యతలు తీసుకున్న అనంతరం తన తొలి సంతకాన్ని మెగా డీఎస్సీ దస్త్రం పై సంతకం చేయడంతో ఉపాధ్యాయ శిక్షణార్దుల్లోనే కాదు టిచర్లనూ హర్షం వ్యక్తమైంది. రాష్ట్ర వ్యాప్తంగా 16,347 పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయం తీసుకొవడంలొ తిరుపతి జిల్లాలో 600 పోస్టులు వస్తాయని జిల్లా విద్యాశాఖ వర్గాలు అంటున్నాయి. దీంతో డీఎస్సీ అభ్యర్దుల్లో ఆశలు చిగురించాయి.

## మంత్రి సత్యకుమార్‌ను కలిసిన కనుమూరు

**గూడూరు, జూన్ 14, ప్రభాతవార్త**



గూడూరు పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, పట్టణాభివృద్ధి ప్రదాత టిడిపి రాష్ట్ర కార్యదర్శి కనుమూరు హరిచంద్రారెడ్డి శుక్రవారం విజయవాడలో బిజెపి ఎమ్మెల్యే, దేవాదాయ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మిత్రుడు సత్యకుమార్ ఎమ్మెల్యేగా గెలవడమే కాకుండా మంత్రిగా బాధ్యతలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

## కారును ఢీకొన్న లారీ

నలుగురికి గాయాలు

**చిల్లకూరు, జూన్ 14, ప్రభాతవార్త**



కారును లారీ ఢీకొని నలుగురికి గాయాలైన సంఘటన మండల పరిధిలోని వరగలి క్రాస్ రోడ్డు సమీపంలోని జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం కోల్డ్ స్టోరేజ్ వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా.. చెన్నై నుండి నెల్లూరు వైపు వెళ్తున్న కారును వెనుక నుండి వేగంగా లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో నలుగురికి గాయాలై గూడూరు హాస్పిటల్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న చిల్లకూరు ఎస్ఐ ఎల్. సుధీర్ కుమార్ చేరుకుని కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. దీంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది.


## మంత్రి సత్యకుమార్‌ను కలిసిన కనుమూరు

**గూడూరు, జూన్ 14 ప్రభాతవార్త :** గూడూరు పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, పట్టణాభివృద్ధి ప్రదాత టిడిపి రాష్ట్ర కార్యదర్శి కనుమూరు హరిచంద్రారెడ్డి శుక్రవారం విజయవాడలో బిజెపి ఎమ్మెల్యే, దేవాదాయ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

## కారును ఢీకొన్న లారీ

**చిల్లకూరు, జూన్ 14 ప్రభాతవార్త :**

కారును లారీ ఢీకొని నలుగురికి గాయాలైన సంఘటన మండల పరిధిలోని వరగలి క్రాస్ రోడ్డు సమీపంలోని జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం కోల్డ్ స్టోరేజ్ వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా.. చెన్నై నుండి నెల్లూరు వైపు వెళ్తున్న కారును వెనుక నుండి వేగంగా లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో నలుగురికి గాయాలై గూడూరు హాస్పిటల్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న చిల్లకూరు ఎస్ఐ ఎల్. సుధీర్ కుమార్ చేరుకుని కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. దీంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది.

## అర్హత ఉన్న వారందరూ ఖుర్బానీ ఇవ్వాలి



**శ్రీకాళహస్తి జూన్ 14 ప్రభాతవార్త :** అల్లాహ్ కల ఆదేశాలతో తన కన్నబిడ్డను బలి ఇవ్వటానికి కూడా వెనుకాడని ప్రవక్తల సంతతి మనమని అయితే నేడు మనం మన స్థాయిని మరచిపోతున్నామని హాఫీజేఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియా మస్జిద్‌లో ప్రత్యేక ప్రార్థనల తరువాత ఈ నెల 17న జరుపుకునే 'బక్రీద్' పండగ ప్రాధాన్యతను వివరించారు. ఇస్లాం మత వ్యాప్తికి మానవజన్మ పరమార్థాన్ని భావి తరాలకు అందించుటకు ప్రవక్తలు ఎన్నో త్యాగాలను అందించారన్నారు. అలాంటి త్యాగాల్లో ఇబ్రహీం ఖలీలుల్లా అనే ప్రవక్త అల్లాహ్ ఆదేశాలుగా భావించి తన కలలు వచ్చిన ఉదంతంతో బలి ఇవ్వటానికి వెనుకాడలేదన్నారు. మనం ప్రతి ఏడాది జరుపుకునే బక్రీద్ పండగ సందర్భంగా ఆచరించే 'ఈదుల్ అజహా'కు సంబంధించి వివరించారు. మనం ఆచరించుకునే పెద్ద పండగల్లో బక్రీద్ ఒకటన్నారు. బక్రీద్ పండగ సందర్భంగా సోమవారం శ్రీకాళహస్తిలోని మూడు చోట్ల ప్రార్థనలు జరుపుతారని వివరించారు. రాజీవ్ నగర్ ఈద్‌గాహ్‌లో ఉదయం 7 గంటలకు బయాన్ 7.30 గంటలకు నమాజ్ ఆచరిస్తారన్నారు. అలాగే జామియామస్జిద్‌కు సంబంధించిన ఈదుల గుంట ఈద్‌గాహ్‌లో ఉదయం 7.30గంటలకు బయాన్ ప్రారంభం అవుతందని 8గంటలకు నమాజు ఆచరిస్తారని తెలిపారు. కాగా అయ్యలనాడు చెరువులోని ఈద్‌గాహ్‌లో 8గంటలకు బయాన్(ప్రసంగం) 8.30గంటలకు నమాజు ఆచరిస్తారని వివరించారు.

## ప్లాస్టిక్ కవర్లు నిషేదించండి

**శ్రీకాళహస్తిరూరల్ జూన్ 14 ప్రభాతవార్త :**



మార్గదర్శి స్వచ్ఛంద సేవ సంస్థ తిరుపతి వారి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తివ్యవసాయ మార్కెట్‌కమిటి యార్డు నందు శుక్రవారం వారసు సంతలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంతకు వచ్చిన మహిళలకు, పురుషులకు గుడ్డ సంచులు పంపిణిచేవారు. ఈ కార్యక్రమం నందు సంస్థ డైరక్టర్ రుద్రచంద్ర శేఖర్‌రెడ్డి, ఏపిఓ కృష్ణయ్య, అక్బర్, పాండు, దిలిప్‌సాయితదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో రక్తదాన శిబిరం

**శ్రీకాళహస్తి, జూన్ 14 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తిపట్టణంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం రక్తదాన దినోత్సవం సందర్భంగా శిబిరాలను నిర్వహించారు. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో రక్తసేకరణ విభాగం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.విజయలక్ష్మీ, ఎం.ఓ డాక్టర్ జి.మధు సారధ్యంలో నిర్వహించిన శిబిరంలో సుమారు 70 మంది 70 యూనిట్ల రక్తాన్ని దానం చేసారు. ఈ కార్యక్రమాల్లో ఎస్‌తాజిదా ఎస్.జయబాలాజి, వి.సుభాష్, కె.ఉమాదేవిలు పాల్గొన్నారు. రక్తాన్ని అందించిన దాతలకు డాక్టర్ విజయలక్ష్మీ ధన్యవాదాలు తెలిపారు.

## ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం



**తొట్టంబేడు, జూన్ 14 ప్రభాతవార్త :** స్థానిక ఆర్టీసి బస్టాండు వద్ద ఉన్న తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు దివంగతనేత స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన తనయుడు ఎంఎల్ఏ బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేయడంతో పాటు పూలమాల వేసి నివాళులు అర్పించారు. తొలి సారి ఎంఎల్ఏ హోదాలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పంచాయతీ అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా పంచాయతీరాజ్ అతిధిగృహంలో ఏపి పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, శ్రీకాళహస్తి తాలూకా ఎన్జీవో అధ్యక్షులు సి.చెంచురత్నంయాదవ్, పలువురు పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

## సిబియన్ విశ్వసనీయతకు మారుపేరు

**తొట్టంబేడు, జూన్ 14 ప్రభాతవార్త :**



విశ్వసనీయతకు మారుపేరు ముఖ్య మంత్రి నారా చంద్ర బాబునాయుడు అనితెలుగేదశంపార్టీ నాయకులు డాక్టర్ యం.ఉమేష్‌రావు, నెమళ్ళూరుసుబ్ర మణ్యంలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా ఎంతో నిబద్దతతో క్రమశిక్షణతో దేశ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్న సిబిఎన్ విశ్వసనీయతకు మారుపేరుగా మారారని తెలుగుదేశంపార్టీ బిసి నాయకుడు డాక్టర్ యం.ఉమేష్‌రావు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకఉలు మునిరాజయాదవ్, మణి, జిలానీ, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ధృవపత్రాలతో వాలంటీర్ ఉద్యోగం

– ఐదేళ్ళుగా రూ.3 లక్షలు స్వాహా

**పాలసముద్రం, జూన్ 14 ప్రభాతవార్త:** నకిలీ టెన్త్ క్లాస్ ధృవపత్రాలతో వాలంటర్ ఉద్యోగం పొంది ఐదేళ్ళుగా ప్రభుత్వం నుండి గౌరవ వేతనంగా 3 లక్షల రూపాయలు స్వాహా చేసిన ఓ వాలంటీర్ వ్యవహారం పాలసముద్రం మండలంలో వెలుగు చూసింది. మండలంలోని వనదుర్గాపురం వాలంటీర్‌గా విధులు నిర్వర్తించిన వ్యక్తి నకిలీ టెన్త్ క్లాస్ ధృవపత్రంతో వాలంటీర్‌గా ఐదేళ్ళ పాటు విధులు నిర్వర్తించి ప్రభుత్వ సొమ్మును కాజేశాడని ప్రజల నుండి ఆరోపణలు మిన్నంటుతున్నాయి. అప్పట్లో మండల పాలకవర్గ సభ్యులు నకిలీ టెన్త్ ధృవపత్రం ఇచ్చిన వ్యక్తిని వాలంటీర్‌గా నియమించుకున్నారని తెలిసింది. ఈ విషయంపై అధికారులు విచారించి నకిలీ ధృవపత్రంతో వాలంటీర్‌గా ఐదేళ్ళపాటు అందరినీ నమ్మించి మాయ చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## అభివృద్ధికి కలసికట్టు కృషి

– ప్రెస్‌క్లబ్‌లో ఎమ్మెల్యేలు డాక్టర్ మురళీమోహన్, గురజాల జగన్మోహన్‌నాయుడులకు సన్మానం



**చిత్తూరు, జూన్ 14 ప్రభాతవార్త:** చిత్తూరు నగర అభివృద్ధికి ఇటు జర్నలిస్టులు అటు ప్రజాప్రతినిధులు కలసికట్టుగా కృషి చేసి చిత్తూరును ఆదర్శంగా తీర్చిదిద్దడానికి నడుంబిగించాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు అన్నారు. అలాగే సుదీర్ఘకాలం జర్నలిస్టుగా వుండి ఎమ్మెల్యేగా అయిన తాను జర్నలిస్టుల ప్రతి సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ అన్నారు. చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్‌నాయుడు, డాక్టర్ మురళీమోహన్‌లను ప్రెస్‌క్లబ్ పాలకవర్గం, విలేకరులు సన్మానించారు. ఈ సందర్భంగా పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఎలాంటి సమస్య వచ్చినా తాను గొంతుక అవుతానని, పాత్రికేయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి చిత్తశుద్ధితో పరిష్కరించడానికి పూనుకొంటానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లోకనాధం, అశోక్‌కుమార్‌లు, సీనియర్ పాత్రికేయులు సుభాష్, మురళీకృష్ణ, రమేష్, కాళేశ్వర్‌రెడ్డి, కరీం, ఇషార్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు అభివృద్ధికి సమిష్టి కృషి

– మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు సమావేశం

**చిత్తూరు, జూన్ 14 ప్రభాతవార్త:**



చిత్తూరు నగరాభివృద్ధికి కలసికట్టుగా సమిష్టి కృషి చేయాలని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు పిలుపునిచ్చారు. చిత్తూరు ఆర్అండ్‌బి అతిథి గృహంలో శుక్రవారం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణతో కలిసి మున్సిపల్ విభాగాధిపతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు మాట్లాడుతూ చిత్తూరు నగర పాలక సంస్థను ఉత్తమంగా, ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి ప్రతి అధికారి కంకణం కట్టుకొని విధులు నిర్వర్తించాలన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ డాక్టర్ జె.అరుణ ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడుకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో సహాయ కమీషనర్ రామకృష్ణుడు, ఎంహెచ్ఓ డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్, ఎంఇ గోమతి, సిఎంఎం గోపి, మేనేజర్ ఉమామహేశ్వర్‌రెడ్డి, ఆర్ఓ గోపాలకృష్ణవర్మ, డిఇలు, ఎఇలు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, ఆర్ఐలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి : ఎంపిపి



**రామచంద్రాపురం, జూన్ 14 ప్రభాతవార్త:** వర్షాకాలం ప్రారంభం కావడంతో గ్రామాలలో పారిశుధ్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపిపి ఏవి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు తాము చేపట్టిన అభివృద్ధి పనుల నివేధికలను సభకు వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తుడా నిధులతో నిర్మించిన ఆర్‌ఓ ప్లాంట్స్ సక్రమంగా పనిచేయడం లేదని తమ దృష్టి వచ్చినట్లు తెలిపారు. ఆర్‌ఓ ప్లాంట్స్ మరమత్తులకు పంచాయతీ నిధులను వినియోగించుకోవాలన్నారు. పంచాయతీలో నిధులు లేని పక్షంలో మండల పరిషత్ నుండి నిధులు అందిస్తామన్నారు. తిరుపతి నుండి నెన్నూరు మీదుగా అప్లాయగుంటకు ఆర్టీసి బస్సు నడపాలనీ లేని పక్షంలో ధర్నాకు దిగుతామని పంచాయతీ సర్పంచ్ అనసూయ అన్నారు. గత సర్వ సభ్య సమావేశంలో సైతం ఆర్టీసి బస్సులు తిరుపతి నుండి మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు నడపాలని అధికారులను కోరినప్పటికీ ఫలితం లేదన్నారు. తిరుపతికి చేరువలో వున్న రామచంద్రాపురం మండలానికి టౌన్ సర్వీసులు నడపాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి లావణ్య, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

## మాట నిలుపుకున్న ముఖ్యమంత్రికి పాలాభిషేకం



**చంద్రగిరి, జూన్ 14 ప్రభాతవార్త:** ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం 5 ఫైళ్ళపై సంతకం చేసి మాటనిలుపుకోవడంతో శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మెగా డిఎస్సీ, ఏపి భూహక్కు చట్టం రద్దు, పెన్షన్ పెంపు, అన్నా క్యాంటీన్, నైపుణ్య గణనపై సంతకం చేయడం ద్వారా 4వ సారి ముఖ్యమంత్రిగా చారిత్రాత్మక పాలనకు శ్రీకారం చుట్టారు. ఈ నేపధ్యంలో ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తూ టవర్ క్లాక్ వద్ద భాణాసంచా పేలుళ్ళతో ముఖ్యమంత్రి జిందాబాద్‌ల నడుమ చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి సింగు సుధ, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్‌భాషా, టిడిపి గల్లా యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు సక్కుర్ ధనంజయ రెడ్డి, టిడిపి మండల ఉపాధ్యక్షుడు శానంబట్ల తులసి రెడ్డి, టౌన్ అధ్యక్షుడు కాపువీధి సునీల్, టిడిపి మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సునీత, అమ్ములు నాగరాజు, భూలక్ష్మి, మల్లికమ్మ, మంగాపురం భాస్కర్ రాయల్, డిష్ గోపి, గురుమూర్తి రెడ్డి, విసిరిపాటి శంకర్, కన్నెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## దొర వేషంతో మిట్టగంగమ్మకు మ్రొక్కులు



**చంద్రగిరి, జూన్ 14 ప్రభాతవార్త:** దొర వేషధారణలతో భక్తులు శ్రీ మిట్టగంగమ్మ వారికి మ్రొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. చంద్రగిరిలోని శ్రీ మిట్టగంగమ్మ వారి జాతర వేడుకలు అంగరంగ వైభవంగా జాతర వేడుకలు నిర్వహిస్తున్నారు. పులివెందులకు చెందిన బోనాల రాఘవరెడ్డి, చంద్రగిరికి చెందిన యారాశి రవిచంద్రారెడ్డి, ప్రమీల, యారాశి గురుమూర్తి రెడ్డి, అలేఖ్య, రాజులగారి ఉమాపతి రెడ్డి, సావిత్రి ఉభయదారులుగా వ్యవహరించారు. జమండ్ల వీధి ప్రజలు శక్తిరాయి అభిషేక పూజ అనంతరం పినపెద్ద మొక్కల రాజా రెడ్డి అమ్మవారికి సారెను సమర్పించారు.

## పిసి రాయలు ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం



**తిరుపతి విద్య, జూన్ 14 ప్రభాతవార్త:** పద్మభూషణ్ డాక్టర్ కుమార మంగళం బిర్లాజి 57వ జన్మదినం శుభ సందర్భంగా స్థానిక గాంధీ రోడ్‌లోని కస్తూరీ భా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ విసి రాయలు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగింది. మొదటగా కేక్ కట్ చేసి అనంతరం 500 మంది పేద ప్రజలకు అన్నదానం వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో బండి మధుసూధన రెడ్డి, ఉదయగిరి కృష్ణమూర్తి, డాక్టర్ పి. రెడ్డప్ప, గాదే సుబ్రమణ్యం రెడ్డి, స్థానిక ప్రజలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీ యూనివర్సిటీలో నిరుద్యోగుల విద్యార్థులు సంబరాలు



**తిరుపతి విద్య, జూన్ 14 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులలో, నిరుద్యోగులలోను ఆనందోత్స వాలు సంబరాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ముఖ్యంగా రైతాంగంలో, ప్రజలలో నూతన తేజం ఉరకలేస్తూ ఆంధ్రప్రదేశ్ నవయుగ పరిపాలకుడు ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయంతో శ్రీ వెంటేశ్వర విశ్వవిద్యాలయం కేంద్రంగా ఉద్యోగులు, నిరుద్యోగులు టిఎన్ఎస్ఎఫ్ ఆర్కె నాయుడు ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకాలు నిర్వహించి ఒక పండగ వాతావరణం సృష్టించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగేంద్ర, శ్రీరామ్, బషీర్, రామంజి లక్ష్మన్న, బీసన్న గణేష్, సోమేష్, పెద్దయ్య, వీరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మసీ విభాగంలో డాక్టరేట్ ప్రధానం



**తిరుపతి విద్య, జూన్ 14 ప్రభాతవార్త :** శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ ఫార్మసీ విభాగం పరిశోధక విద్యార్ధిని బి. ఉమారాజేవ్వరికి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు వర్సిటీ డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య జీవనజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మసి విభాగానికి చెందిన ఆచార్యులు ఎస్.జ్యోత్స్న రాణి పర్యవేక్షణలో డిజైన్ అండ్ ఎవల్యూషన్ ఆఫ్ నావెల్ తెరాప్యూటిక్ ఏజెంట్స్ ఫ్రమ్ నేచురల్ ఆరిజిన్‌టు టార్గెట్ జాంతిన్ ఆక్సిడోరిడక్టేస్ అనే అంశం పై పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా పలువురు ఆచార్యులు పరిశోధకులు, కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## 14మంది భక్తులు రక్తదానం




**తిరుమల, జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా 14మంది యాత్రికులు శుక్రవారం స్వచ్ఛందంగా అశ్వనీ ఆస్పత్రికి చేరుకుని రక్తదానం చేశారు. తిరుమల అశ్వనీ ఆస్పత్రి సివిల్‌సర్జన్ డాక్టర్ కుసుమకుమారి, డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ సుబ్బారెడ్డి, హెడ్‌నర్స్ సావిత్రి పాల్గొన్నారు.

## వేయికళ్ళ దుత్తలతో బిజెపి నేతలు పూజలు



**తిరుపతి, జూన్ 14ప్రభాతవార్త:** భారత ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ మూడవసారి పదవిచేపట్టి భారత్‌ను అగ్రగామి దేశంగా నిలుపుతారని తిరుపతి జిల్లాకు చెందిన బిజెపి నాయకులు ఆకాంక్షించారు. ప్రధానిగా మూడవసారి పదవిచేపట్టిన సందర్భంగా శుక్రవారం ఉదయం తిరుపతిలోని తాతయ్యగుంట గంగమ్మకు వేయికళ్ళదుత్తలతో మొక్కులు చెల్లించుకున్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.చంద్రారెడ్డి, సాంస్కృతిక విభాగం కన్వీనర్‌గుండాల గోపీనాధరెడ్డి, ప్రభాకర్‌నాయుడు, మురళి, సుబ్రమణ్యంరెడ్డి, చంద్రబాబు, జనార్ధన్‌రెడ్డి ,చిగారో హనుమంతరావు, కవిత, కళ, లావణ్య తదితరులు కలసి గంగమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మోదీకి మరింత పాలన అందించే శక్తిని ప్రసాదించాలని వేడుకున్నారు.

## పేదల మధ్య కుమారమంగళం పుట్టినరోజు



**తిరుపతి, జూన్ 14ప్రభాతవార్త:** సామాజిక సంఘసంస్కర్త పద్మభూషన్ డాక్టర్ కుమారమంగళం బిర్లా పుట్టినరోజును తిరుపతిలో పేదల మధ్య శుక్రవారం కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ పిసి రాయలు ఆధ్వర్యంలో జరుపుకున్నారు. గాంధీరోడ్డులోని కార్యాలయంలో ఈ వేడుకలను జరిపి పేదలకు బిర్లా పేరున అన్నదానం, బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బండి మదుసూదనరెడ్డి, ఉదయగిరి కృష్ణమూర్తి, డాక్టర్ రెడ్డప్ప, గాదె సుబ్రమణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కల్యాణ్ అంటేనే బ్రాండ్ : కిరణ్ రాయల్

**తిరుపతి హెల్త్, జూన్ 14 ప్రభాతవార్త :**



పవన్ కల్యాణ్ అంటేనే బ్రాండ్ అని తిరుపతి జనసేన ఇంచార్జి కిరణ్ రాయల్ తెలిపారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ పవన్ కల్యాణ్ డిప్యూటీ సిఎంగా అయ్యారని ఎమ్మెల్యే కానివ్వమని ఊకదంపుడు ఉపన్యాసాలు చేశారన్నారు. ఇప్పుడు వైపాకా అధినేత జగన్ మోహన్ రెడ్డి వారి అనుచరులు ఏమంటారో అని ప్రశ్నించారు. ఆడుదాం ఆంధ్రా అంటూ మంత్రి రోజా కోట్ల రూపాయిలు దోపిడి చేశారన్నారు. పవన్ కల్యాణ్ డిప్యూటీ సిఎం పంచాయితీ రాజ్ శాఖ మంత్రి కావడం పై అభినందనలు తెలిపారు.

# తిరుపతి డివిజన్

## ఆదిపరాశక్తి ఆలయంలో అమ్మవారి గంజి ప్రసాదం



**నగరి, జూన్ 14 ప్రభాతవార్త:** నగరి పట్టణంలో వెలసి ఉన్న మేల్‌మరువత్తూరు ఆదిపరాశక్తి ఆలయంలో వేసవిలో భక్తుల సౌకర్యార్థం ఎండల తీవ్రత సందర్భంగా ప్రారంభించిన ప్రతిరోజు గంజి, మజ్జిగ కార్యక్రమం 64వ రోజు శుక్రవారం పర్వదినాన అమ్మవారికి ప్రత్యేక పుష్పమాలలతో అలంకరించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దాతలు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందవచ్చని, గంజి, అంబలి, మజ్జిగ వినియోగం కార్యక్రమంలో భాగంగా పాల్గొని సహకారం చేయు భక్తులకు దాతలు అందరికి ఆలయం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.

## పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో కేక్ కటింగ్



**రేణిగుంట, జూన్ 14 ప్రభాతవార్త:** రేణిగుంట పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో పంచాయతీ కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి, సర్పంచ్ నాగేషం పలువురు కార్యవర్గ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నూతన ప్రభుత్వం(తెలుగుదేశం కూటమి) ఏర్పడినందుకు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వార్డు మెంబరు టీడీపీ యువనేత ఎంజీరెడ్డి, టీడీపీ నేత జగన్, వైస్ ఎంపీపీ సుజాత, పలువురు వార్డు మెంబర్లు పాల్గొన్నారు. నూతన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా వైసీపీకి చెందిన కొందరు పాలకవర్గం సభ్యులు కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొనడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## అప్పలాయగుంట బ్రహ్మోత్సవాలకు రండి



**వడమాలపేట, జూన్ 14 ప్రభాతవార్త:** అప్పలాయగుంటలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌ని ఆలయ అధికారి శివకుమార్ ఆహ్వానించారు. శుక్రవారం తిరుపతిలోని ఎమ్మెల్యే ఇంటికి వెళ్లిన అధికారులు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు.

## రాష్ట్ర మంత్రిని కలసిన బీజేపీ మండల అధ్యక్షుడు

**కేవీబీ పురం, జూన్ 14 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ నూతన మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను విజయవాడలోని రాష్ట్రపార్టీ కార్యాలయంలో కేవీబీ పురం మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు పి.ఎం.శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. పి.ఎం.శేఖర్‌యాదవ్ మాట్లాడుతూ ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం మోదీ భరోసాతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధికి సమర్థవంతమైన నాయకుడు నారా చంద్రబాబునాయుడు అని కొనియాడారు. ఓబీసీ మోర్చా నాయకులు సిద్దలయ్య గౌడ్, సత్యవేడు నియోజకవర్గ రజక అధ్యక్షుడు మునిరాజాలు మంత్రిని కలసిన వారిలో ఉన్నారు.

## మోదీ నినాదాలతో దద్దరిల్లిన కేవీబీ పురం

**కేవీబీ పురం, జూన్ 14 ప్రభాతవార్త:** మోదీ మూడో సారి ప్రమాణ స్వీకారం శుభ సందర్భంగా కేవీబీ పురంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు పి.ఎం.శేఖర్‌యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ, టీడీపీ, జనసేననాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రామాంజులనాయుడు, రాష్ట్ర బీసీసెల్ ప్రధాన కార్యదర్శి మునస్వామి యాదవ్, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కనపర్తి గోపినాథ్‌రెడ్డి, ప్రొఫెషనల్ రింగ్‌కన్వీనర్ కందస్వామి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటకృష్ణయ్య, గల్లా కిషోర్, నాయకులు గోవర్ధన్, శ్యామ్, సి.వి.రమణ, బి.మునిరాజా, అశోక్, వెంకటముని యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యేచే పాఠ్య పుస్తకాలు పంపిణీ

**కేవీబీ పురం, జూన్ 14 ప్రభాతవార్త:** శనివారం ఉదయం 10 గంటలకు కేవీబీ పురం మండలంలోని ఆదర్శ పాఠశాలల్లోని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు బ్యాగ్‌లు, షూలు, నోటు పుస్తకాలు(కిట్) సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు రామానుంజులనాయుడు తెలిపారు.

## నేడుకేవీబీ పురంలో శ్రీరాముని విగ్రహం ఊరేగింపు

**కేవీబీపురం, జూన్ 14 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కేవీబీ పురంలో శనివారం అయోధ్య శ్రీరాముని విగ్రహం ఊరేగింపు కార్యక్రమం మండల కేంద్రంలో జరుగుతుందని కావున శనివారం మండల కేంద్రంలోని ప్రజలందరూ శ్రీరాముని విగ్రహానికి దర్శించి కృప టకాక్షాలు పొందాలన్నారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు మునిశేఖర్, తడుకు వెంకటముని, పలువురు బీజేపీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో



**నగరి, జూన్ 14 ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధి బుగ్గ కండ్రిగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఈవో శ్రీదేవి శుక్రవారం తనిఖీ చేశారు. బోధనా విధానాలను, విద్యార్థుల హాజరును పరిశీలించారు. విద్యార్థులకు సులభరీతిన బోధించడానికి వినూత్న పద్ధతులను అవలంబిస్తున్న ఉపాధ్యాయులను ప్రశంసించారు.

## మునీశ్వర ఆలయంలో కుంభాభిషేక పూజలు



**నగరి, జూన్ 14 ప్రభాతవార్త:** పట్టణ పరిధి కశింమిట్ట వేల్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన మహా మునేశ్వర ఆలయ కుంభాభిషేక వేడుకలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఇందులోభాగంగా గణపతి హోమం, నవగ్రహ హోమం, లక్ష్మి హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. కుంభాలంకార నిర్వహించారు. మొదటి కాలయాగ పూజలను చేపట్టి దీపారాధన చేసి విచ్చేసిన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఏపీ హంస నగరి తాలూకా యూనిట్ ఎన్నిక ఏకగ్రీవం



**నగరి, జూన్ 14 ప్రభాతవార్త:** ఏపీ హంస(ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెల్ అసోసియేషన్) నగరి తాలూకా యూనిట్ ఎన్నిక ఏకగ్రీవమైంది. శుక్రవారం స్థానిక ఏరియా ఆస్పత్రిలో సర్వసభ్య సమావేశం ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు రాజా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ హంస జిల్లా అధ్యక్షులు రాజా మాట్లాడుతూ సమాజంలో ఆరోగ్యాన్ని కాపాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల పక్షాన గత దశాబ్ద కాలంగా అలు పెరుగని సేవలు చేస్తున్నఏకైక సంఘం హంస మాత్రమే అన్నారు. ఎన్నికలను సజావుగా నడిపి విజయవంతం చేసిన ఎన్నిక అధికారులు ఇమ్రాన్, ముఖేష్‌లను సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి టాటాబాయ్, శ్రీకాళహస్తి తాలుకా కార్యదర్శి గౌరి, కార్యనిర్వాహక కార్యదర్శి గిరిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాస్ కార్యాలయంలో ఆర్యవర్క్ ముగింపు శిక్షణ



**పుత్తూరురూరల్, జూన్ 14 ప్రభాతవార్త:** రాష్ట్రీయ సేవా సమితి(రాస్) మహిళా పొదుపు సంఘాల సభ్యుల సౌకర్యార్థం శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఆర్యవర్క్ శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది. 84 రోజుల పాటు ప్రతి రోజు ఆర్యవర్క్‌పై ఉచితంగా శిక్షణ కార్యక్రమం రాస్ జన్‌శిక్షణ్ సంస్థాన్ ఆధ్వర్యంలో జరుగుతున్న విషయం విదితమే. రాస్ జేఎస్ఎస్ అధికారి శ్రీహరి మాట్లాడుతూ మహిళల్లో ఆత్మస్థైర్యం ఆర్థికాభివృద్ధి కోసం 20 మంది మహిళలకు ఆర్యవర్క్‌పై శిక్షణ అందించి ధృవీకరణ పత్రాలు అందించామని తెలిపారు. తదుపరి శిక్షణలోని మోడల్స్ వంటివిప్రదర్శన జరిగింది. రాస్ అధికారులు రవి, ప్రకాష్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్య సంరక్షణపై వర్క్‌షాప్

**చంద్రగిరి, జూన్ 14 ప్రభాతవార్త:** స్థానిక మోడల్ రూరల్ హెల్త్ రీసెర్చ్ యూనిట్ (ఎం.ఆర్.హెచ్.ఆర్.యు.)లో శుక్రవారం ప్రజా ఆరోగ్యంలో భౌగోళిక సమాచార వ్యవస్థ (జిఐఎస్) వాడకం అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఆరోగ్య సంరక్షణ, వ్యాధుల, సేవల అందజేతపై జిఐఎస్ నిఘా, మ్యాపింగ్, వనరుల కేటాయింపు, రోగి సంరక్షణ కోసం ప్రాదేశిక విశ్లేషణలను సులభతరం చేయడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఇందులో జిఐఎస్ యొక్క ఫండమెంటల్స్, క్వాంటం జిఐఎస్‌ను ఇన్‌స్టాల్ చేయడం, కోఆర్డినేట్ సిస్టమ్ మ్యాప్ ప్రొజెక్షన్ డేటా రకాలు, ప్రజారోగ్యంలో జిఐఎస్ యొక్క అవసరం, నావిగేషన్ టూల్స్‌తో పనిచేసే డేటాను జోడించడం, ప్రదర్శించడం, ప్రాదేశిక సమాచారాన్ని (డేటా) దృశ్యమానం చేయడంపై చెన్నైకి చెందిన ఐ.సి.ఎం.ఆర్. నేషనల్ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఎపిడెమియాలజీ డాక్టర్ ఆర్.శ్రీనివాసన్, వెట్రిసెల్వన్, చొక్కలింగం వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.ఏ.చంద్రశేఖరన్, డి.ఎస్.మూర్తి, డాక్టర్ సునీత, డాక్టర్ జి.వెన్నెల సాహిత, డాక్టర్ యు.వి.ప్రసాద్, పోస్ట్ గ్రాడ్యుయేట్స్, పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతో ప్రజా పాలన వచ్చింది : గాలి భానుప్రకాశ్

**పుత్తూరు, జూన్ 14 ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ ఎన్నికల హామీల్లో భాగంగా మెగా డిఎస్సీ, పెన్షన్ పెంపు వంటి అయిదు అంశాలకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంతకం చేసి ప్రజాపాలన ప్రారంభించిన సందర్భంగా శుక్రవారం నగరి నియోజకవర్గ నాయకులు ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచుకున్నారు. ఈ



సందర్భంగా భానుప్రకాశ్ మాట్లాడుతూ గత సిఎం జగన్ డిఎస్సీ ఊసెత్తని నేపథ్యంలో 16,348 ఉద్యోగాల కల్పనకు మెగా డిఎస్సీ ఫైలుపై చంద్రబాబు సంతకం పెట్టారని తెలిపారు. ప్రజల ఆస్తిని కబ్జా చేసే విధంగా చేసిన ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని కూడా రద్దు చేయడంతో ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు. పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను పునరుద్దరించారన్నారు.

## ఎన్‌బికెఆర్‌లో ఇంజనీరింగ్ కోర్సులపై 16న అవగాహన సదస్సు

**కోట, జూన్ 14 ప్రభాతవార్త :**



కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ కోర్సులలో చేరే విద్యార్థులకు ఈ నెల 16న ఉదయం 10 గంటలకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సదస్సులో వివిధ విభాగాధిపతులు అన్ని కోర్సుల గురించి, కోర్సులకు సంబంధించిన ఉపాధి అవకాశాలను వివరిస్తారని చెప్పారు. అదేవిధంగా కళాశాలలో ప్లేస్‌మెంట్‌కు సంబంధించిన వివరాలను విశదీకరిస్తారని పేర్కొన్నారు. కోర్సులపై విద్యార్థులకు సరైన అవగాహన లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ సదస్సుకు విచ్చేయాలని ఆయన కోరారు.

## రైతులకు మా సహకారం ఉంటుంది

**రేణిగుంట, జూన్ 14 ప్రభాతవార్త:**




రైతులు మంచి పంటలు వేసుకుని లాభసాటి దిగుబడులు సాధించడం కోసం తమ సహకారం ఉంటుందని బేయర్ కంపెనీ కో-ఆర్డినేటర్లు సునీత, సాగర్‌లు సంయుక్తంగా అన్నారు. రేణిగుంట పట్టణం అరటికాయలు మండి వద్ద ఏడుకొండలు రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్, హైదరాబాద్ బేయర్ కంపెనీలు తిరుపతి, రేణిగుంట కేంద్ర పరిధిలోని రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బేయర్ కంపెనీ కో-ఆర్డినేటర్లు సునీత, సాగర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా(గూగుల్ మీట్) రైతులకు అనేక సూచనలు, సలహాలు ఇచ్చారు. ఏడు కొండలు రైతు ఉత్పత్తిదారుల కంపెనీ నిర్వహణ కోసంమూడు సంవత్సరాలు ఆర్థిక సహాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో కంపెనీ డైరెక్టర్లు ముత్యాలరెడ్డి, మధుసూదన్, దామోధర్‌రెడ్డి, ప్రమోటర్లు కృష్ణారెడ్డి, రమేష్‌రెడ్డి, పెద్దిశెట్టి, మునికృష్ణయ్య, సీఈవో జయరామయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు టన్నుల పుష్పాలతో పుష్పార్చన

**తిరుపతి,జూన్ 14ప్రభాతవార్త:**



మల్లెలు, రుక్షి, కనకాంబరాలు, చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, రోజా, కలువలు వంటి 12 రకాల సాంప్రదాయ పుష్పాలు, తులసి, మరువం ,దమనం, బిల్వం, పన్నీరాకు వంటి 3టన్నులతో శ్రీదేవిభూదేవిసమేత గోవిందరాజస్వామి ఉత్సవమూర్తుల పాదాలను వేదమంత్రాలతో స్పృశింపజేశారు. శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో శుక్రవారం సాయంత్రం పుష్పయాగ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుండి దాతలు విరాళాలిచ్చారు. ఉత్సవమూర్తుల పాదాలను పుష్పాలతో అర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ శాంతి, ఉద్యానవనవిభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, మేనేజర్ జనార్ధన్‌రెడ్డి, ఎఈఓ మునికృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ మోహన్‌రావు, ఆలయ ఇన్‌స్పెక్టర్ ధనంజయ భక్తులు పాల్గొన్నారు.

## యోగాకి పేర్లు నమోదు చేసుకోండి

**–ఆదిశంకర్ కళాశాల చైర్మన్ వంకి పెంచలయ్య**

**గూడూరు, జూన్ 14 ప్రభాతవార్త :**




జూన్ 21వ తేది అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గూడూరు ఆదిశంకరా ఇంజనీరింగ్ కళాశాలలో పదివేల మందితో యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని అలాగే పలు రంగాల్లో రాణించిన మహిళలకు శ్రీ శక్తి అవార్డులు ప్రధానం చేస్తామని ఆదిశంకర కళాశాల చైర్మన్ వంకి పెంచలయ్య తెలిపారు. గూడూరు పట్టణ సమీపంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ వంకి పెంచలయ్య మాట్లాడుతూ జూన్ 21వ తేది అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల, మహర్షి వేదిక్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో పది వేల మంది విద్యార్థులచే యోగా విన్యాస కార్యక్రమం యోగిక్ ఫ్లయింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు ఆదిశంకర శ్రీ శక్తి అవార్డులు అందిస్తున్నామని యోగా కార్యక్రమంలో పాల్గొనే వారు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్స్ ఎమర్జెన్సీ మెడిసిన్‌చే 4వ వార్షిక సదస్సు

**తిరుపతి హెల్త్, జూన్ 14 ప్రభాతవార్త :**

శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ పద్మావతి వైద్య కళాశాల లెక్చరర్ గ్యాలరీ 1 నందు ఎమర్జెన్సీ ఎపి 2024 పేరుతో రాష్ట్ర స్థాయి 4వ వార్షిక సదస్సు విజయవంతంగా నిర్వహించినట్లు సూపరింటెండెంట్ డా. రామ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్‌వి కుమార్ హాజరై రిజిస్ట్రార్ డా. అపర్ణ ఆర్ బిట్లా, ఎస్‌పిఎంసిడబ్ల్యూ ఇన్చార్జి ప్రిన్సిపల్ డా. కె. నాగరాజు, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాధిపతి డా. కృష్ణ సింహ రెడ్డి, డా. మధుబాబు, రిటైర్డ్ ఎస్‌విఆర్‌ఆర్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా. భారతి, ఫిజియోథెరపి ప్రిన్సిపల్ డా. మాధవి, డా. స్వర్ణ, డా. ప్రకాష్ బాబు, డా. రోహిత్‌లతో కలిసి జ్యోతిని వెలిగించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్రికెట్ ఆటలో ఆల్ రౌండర్‌గా ఎమర్జెన్సీ మెడిసిన్ కోర్సు చదివినవారు పేషెంట్ కేర్ అత్యవసర చికిత్సలకు సంబంధించి సంపూర్ణ అవగాహనా నైపుణ్యం కలిగి ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాధిపతి డా. కృష్ణ సింహారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎమర్జెన్సీ మెడిసిన్ అసోసియేట్ ప్రొ. డా. ప్రకాష్ బాబు, జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎమర్జెన్సీ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొ. డా. రోహిత్ గుప్తా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగం వైద్యులు, పిజి విద్యార్థులు, ఎంబిబిఎస్ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## శివయ్య సేవలో సినిమా నటులు

**శ్రీకాళహస్తి జూన్ 14 ప్రభాతవార్త :**



శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం సినీనటులతో సందడి చోటు చేసుకుంది. ఉదయం చలన చిత్ర నటులు మంచుశ్రీలక్ష్మి, ప్రగ్యాజైస్వాల్‌లు వారి కుటుంబసభ్యులతో వచ్చారు. వారికి ఆలయ పరిపాలనా భవనం వద్ద బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్ పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. కాగా దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఎఇఓ సతీష్‌మాలిక్ వేదపండితులతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఎఇఓ సతీష్‌మాలిక్ పర్యవేక్షణలో వేదపండితులచే స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలను అందించారు. కోలా ఆనంద్‌కుమార్ వారికి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు.

వీరితో పాటు శ్రీకాళహస్తీశ్వరాలయానికి ప్రముఖ సినీనటుడు సాయికుమార్ దంపతులు, కుమారుడు ఆది దంపతులు విచ్చేశారు. ఏర్పాట్లను టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, టెంపుల్ సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్ పిఆర్‌ఓలు నాగభూషణం,రవి తదితరులు పర్యవేక్షించారు.

## ఐదు హామీల అమలుకు

**చంద్రబాబు సంతకాలు సువర్ణాధ్యాయం**



సిఎంగా చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే ఇచ్చిన హామీల్లో ఐదింటిపై తొలిసంతకం చేసి అన్ని వర్గాలకు సంతోషం కలిగించారు. ఈ విషయంపై తిరుపతిలో టిడిపి నేతలు సంబరాలు జరుపుకున్నారు.

*ప్రభాతవార్త-తిరుపతి*

## ఇక రాష్ట్రానికి నవశకం మొదలైంది

**– జనరంజక పాలన దిశగా చంద్రబాబు అడుగులు**

**– సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ**

**నాయుడుపేట, జూన్ 14 ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నూతన ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను అమలుపరిచే దిశగా అడుగులు వేస్తున్నారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. ఇక రాష్ట్రానికి నవశకం మొదలైందని ఆమె అన్నారు. నాయుడుపేటలోని తన నివాసంలో ఎమ్మెల్యే విజయశ్రీ తన తండ్రి, నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణయంతో కలిసి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు మెచ్చే పాలన చంద్రబాబు అందిస్తారని అభిప్రాయపడ్డారు. ఇందులో భాగంగానే ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు పరుస్తారని అన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబునాయుడు తన మొదటి సంతకం 16 వేల 347 పోస్టులతో కూడిన మెగా డీఎస్సీపై పెట్టారని, రెండో సంతకంతో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశారని, మూడవ సంతకంతో సామాజిక పింఛన్ల పెంపుపై పెట్టారని, నాలుగవది అన్న క్యాంటీన్ల పునరుద్ధరణకు, 5వ సంతకం నైపుణ్య గణనపై చేశారని తెలిపారు. అలాగే తనపై నమ్మకం ఉంచి సూళ్లూరుపేట ఎమ్మెల్యేగా ఎన్నుకున్నందుకు, అత్యధిక మెజారిటీ ఇచ్చినందుకు ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు. అనంతరం నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రానికి రాక్షస పాలనపోయి రాముని పాలన మొదలైందని అన్నారు. చిత్తశుద్ధి కలిగిన నాయకుడు చంద్రబాబునాయుడని చెప్పారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మళ్ళీ కళ కళ లాడుతున్న 'పంచాయతీరాజ్ అతిథి గృహం'

**శ్రీకాళహస్తి జూన్ 14 ప్రభాతవార్త :**



శ్రీకాళహస్తిలోని స్వర్ణముఖి నదీ ఒడ్డున ఉన్న పంచాయతీరాజ్ అతిథి గృహం ఐదేళ్ళ తరువాత మళ్ళీ కళ లాడుతుంది. శుక్రవారం ఇక్కడ అధికారు, నాయకుల సందడి చోటు చేసుకుంది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు శాసనసభ్యుడుగా, మంత్రిగా బొజ్జల గోపాల కృష్ణారెడ్డి సమీక్షా సమావేశాలు ఇక్కడే ఏర్పాటు చేసే వారు. అతిథులు ఇక్కడే బస చేసే వారు. ఐదేళ్ళ పాటు ఇక్కడ సమీక్షలు కానీ సమావేశాలు ఊసే లేదు. దాంతో సంబంధిత అధికారులు ఈ అతిథి గృహాన్ని గురించి పట్టించుకోలేదు. గోపాలకృష్ణారెడ్డి ఉన్నపుడు రాజరికం అనుభవించిన ఈ అతిథి గృహంలో మొదటి అంతస్థులు ఎసి రూంలు ఏర్పాటు చేసారు. లిఫ్ట్ కూడా ఏర్పాటు చేసారు. ఐదేళ్ళలో ఇక్కడ నిర్వహణ గురించి పట్టించుకోక పోవటంతో శిధిలావస్థకు చేరుకుంది. గదులు దుర్వాసనతో నిండి, ఇక సమావేశం హాలు బోసి బోయింది. కొత్తగా గెలిచిన శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి తన తండ్రి ఆచారాలను అమలుకు పూనుకున్నారు. అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. దాంతో మొదట అధికారులతో సమీక్షలు పంచాయతీరాజ్ అతిథి గృహంలో ఏర్పాటు చేసారు.

## కాయర్‌ప్రోడక్ట్స్‌పై మేళా

**తిరుపతి,జూన్ 14ప్రభాతవార్త:**

రూరల్ యాక్షన్ ఫర్ సోషల్ సంస్థ ఆధ్వర్యంలో నాబార్డ్‌సౌజన్యంతో కాయర్ ఉత్పత్తులపై మహతిలో మేళా జరిగింది. ఈ మేళాను జిల్లా డిడిఎం సునీల్, డిప్యూటీ జిఎం అన్బురాజన్, జిఎం మూర్తి పాల్గొన్నారు.



## రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి హెల్త్, జూన్ 14 ప్రభాతవార్త :**



ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. శ్రీహరి ఆద్వర్యంలో రక్తదాన శిభిరం మానస సరోవర్ ఎ ా ో ట ల ్ ల ో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధితిగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యు. శ్రీహరి మాట్లాడుతూ రక్తదానం చెయ్యడానికి 15-20 నిమిషాలు పడుతుంది. నొప్పి రహిత ప్రక్రియ అని ఒకరు రక్తదానం చేస్తే ఒకే సారి ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడుతుంది. అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ రక్తదానం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖరన్, రుయా సూపరింటెండెంట్ రవి ప్రభు, ప్రసూతి వైద్యశాల సూపరింటెండెంట్ పార్ధసారధి రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాసులు రెడ్డి, డిపిఎంఓ శ్రీనివాసులు, మాస్ మీడియా అధికారి బాబు నెహ్రూ రెడ్డి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదాతలు ప్రాణదాతలు

**– పిఇఎస్ మెడికల్ కాలేజ్ డీన్ డా॥ కృష్ణారావు**

**కుప్పం, జూన్ 14 ప్రభాతవార్త :**



రక్తదానం చేసేవారు ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడే ప్రాణదాతలు అని పిఇఎస్ వైద్య కళాశాల డీన్, ప్రిన్సిపాల్ డా॥ హెచ్‌ఆర్ కృష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాతలకు ధన్యవాదాలు అనే నినాదంతో కుప్పం అగస్త్య ఫౌండేషన్‌లో పిఇఎస్ ఆస్పత్రి అధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు వస్తున్న యువత అభినందనీయులన్నారు. పిఇఎస్‌లోని బ్లడ్ బ్యాంకులో రక్తం నిల్వ ఉంచి గ్రామీణ ప్రాంత ప్రజలకు రక ్తం అవసరం ఉంటే తక్షణం అందించడం జరుగుతోందన్నారు. మెడికల్ సూపరింటిండెంట్ డా॥ సుబ్రమణ్య మాట్లాడుతూ రక్తదానం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈసందర్భంగా 35 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈసందర్భంగా పిఇఎస్ క్యాంపస్‌లో వక్తృత్వ, వ్యాసరచన, పోస్టర్ ప్రెజె ంటేషన్, గ్రూప్‌డ్యాన్స్, షార్ట్ వీడియో పోటీలు నిర్వహించగా యుజి, పిజి, నర్సింగ్, పారామెడికల్ కోర్సుల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమాల్లో వైద్యులు జయశ్రీ పవార్, విద్య, కుమార్‌గురు, వీణ, శోభిత, శరణ్యశంకర్, మోనీష్‌రామ్, అర్చన తదితరులు పాల్గొన్నారు.

## వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**కలెక్టర్ ప్రవీణ్ కుమార్**

**తిరుపతి కార్పొరేషన్, జూన్ 14 ప్రభాతవార్త :**



వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ కలెక్టర్ ఛాంబర్ నందు వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధిలో పనులలో భాగమైన 7 ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లకు నీటి సరఫరా పనులు, భూసేకరణ, ఆక్రమణల విషయాలు తదితర పలు అంశాలపై విసిఐసి, రెవెన్యూ, నేషనల్ హైవేస్ పిడి, ఆర్అండ్‌బి తదితర శాఖల వారితో సమన్వయ సమావేశం నిర్వహించి కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సదరు అంశాలపై అధికారులు దృష్టి పెట్టి త్వరిత గతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, పిడి ఎన్‌హెచ్ఎఐ వెంకటేష్, గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్, జిల్లా ఆర్అండ్‌బి అధికారి మధుసూధన్ రావు, ఏపీఐఐసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డిప్యూటీ కలెక్టర్ నరసింహులు, తిరుపతి స్పెషల్ ప్రాజెక్ట్ జోన్ జడ్ఎం నెల్లూరు విజయరత్నం, డిప్యూటీ జడ్ఎం చంద్రశేఖర్య తదితరులు పాల్గొన్నారు.

## వంద కోట్ల అక్రమాలు చేశారంటూ రోజాపై ఫిర్యాదు

**సత్యవేడు, జూన్ 14 ప్రభాతవార్త:**



ఏపీ క్రీడల శాఖ మాజీ మంత్రి రోజా ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారని రాష్ట్ర ఆత్యా పాత్యా సంఘం సీఈవో ఆర్.డి.ప్రసాద్ ఆరోపించారు. రోజా, శాప్ మాజీ చైర్మన్ సిద్దార్థరెడ్డి ఆడుదాం ఆంధ్ర, సీఎం కప్‌ల పేరుతో చేసిన రూ.100కోట్ల అక్రమాలపై సీఐడీకి ఫిర్యాదు చేశామన్నారు. విజయవాడలో ఆయన విలేకరులతో మాటాడుతూ ఈ నెల 11న అదనపు డీజీపీ(సీఐడీ)కి ఫిర్యాదు చేశామన్నారు. ఐదేళ్ళ కాలంలో శాప్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు చేపట్టిన పనుల్లో అవకతవకలను కూడా పరిశీలిం చాలన్నారు. ఈ సమావేశంలో మోడరన్ ఖోఖో సంఘం అధ్యక్షుడు రత్తుల అప్పలస్వామి, టెన్నిస్ బాల్ క్రికెట్ సంఘం సంయుక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సైకం జయచంద్రారెడ్డి

**తిరుపతిరూరల్, జూన్ 14 ప్రభాతవార్త:**



శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డికి రాష్ట్ర సివిల్ సప్లయ్ మాజీ చైర్మెన్ సైకం జయచంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలియజేసారు. శుక్రవారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని సైకం జయచంద్రారెడ్డి దుశ్సాలువతో సన్మానించి, పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేసారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తండ్రి దివంగత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి రాష్ట్ర మంత్రిగా ప్రజలకు చేసిన సేవలను సైకం గుర్తు చేసారు. రాజకీయాల్లో బొజ్జల కుటుంబానిది చెరగని ముద్ర అని అన్నారు. ప్రజలతో మమేకమై, ఎల్లవేళల ప్రజాభిమాన్ని చూరగొంటూనే ఉండాలని సూచించారు. భవిష్యత్‌లో ఉన్నత పదవులు చేపట్టి, రాష్ట్ర అభివృద్దిలో భాగస్వామ్యం కావాలన్నారు.

# అచ్చెన్నాయుడుకు మంత్రి పదవిపై సంబరాలు

**పుత్తూరు, జూన్ 14 ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు వ్యవసాయ శాఖ మంత్రి అయిన సందర్భంగా స్థానిక టిడిపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. శుక్రవారం పట్టణంలోని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పోతుగుంట విజయ్‌బాబు ఆఫీస్‌లో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. పార్టీ అభివృద్ధికి అచ్చెన్నాయుడు చేసిన సేవలకు తగిన ఫలితం లభించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో



పరమేశ్వరమంగళం ఎంపిటిసి శ్రీజ బాలాజీనాయుడు, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి ఇ.రవినాయుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ధనపాల్, సూపర్‌బజార్ చైర్మన్ చంద్రయాదవ్, వైస్‌చైర్మన్ పోతుగుంట రమేష్‌బాబు, నాయకులు దాసరి విజయ్‌చౌదరి, బాబురాయల్, కుమార్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, శేఖర్‌రెడ్డి, అరవ ప్రకాశ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.